# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 194, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 24 - సెప్టెంబర్ - 2024


## ఇరాన్ బొగ్గు గనిలో పేలుడు.. 30 మంది కార్మికులు దుర్మరణం



- మీథేన్ గ్యాస్ లీక్ కారణంగా పేలుడు
- 17 మంది కార్మికులకు తీవ్ర గాయాలు
- మరికొంత మంది కార్మికులు లోపల చిక్కుకుపోయినట్లు సమాచారం

## హెచ్ఐవీకి టీకా వచ్చేసింది.. వారం వ్యవధిలో రెండు డోసులు

హైదరాబాద్,: ప్రపంచ వ్యాప్తంగా ఏటా పది లక్షల మంది హెచ్ ఐవీ మహ మ్మారి బారిన పడుతున్నారు. వేలాది మంది మరణి స్తున్నారు. రోగ నిరోధక శక్తికి దొరకకుండా హెచ్ఐవీ మిగతా..2లో




### గన్నులతో వచ్చి కెమెరాలు తీసుకుని వెళ్లిపొమ్మన్నారు..

## ఆల్ జజీరా ఆఫీసులో ఇజ్రాయెల్ సోల్జర్ల దాడి





- గతంలోనే ఆల్ జజీరాపై బ్యాన్ విధించిన ఇజ్రాయెల్
- తాజాగా వెస్ట్ బ్యాంక్ లోని ఆఫీసులోకి చొచ్చుకెళ్లిన సోల్జర్లు
- వెంటనే ఆఫీసు ఖాళీ చేయాలని జర్నలిస్టులకు ఆదేశం

ఢిల్లీ: గాజాలో హమాస్ తో, లెబనాన్ లో హిజ్బుల్లా ఉగ్ర వాదు లతో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ తాజాగా వెస్ట్ బ్యాంక్ లో మిగతా..2లో

## శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలు.. తదుపరి అధ్యక్షుడిగా దిస్సనాయకే!



ఢిల్లీ : శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెల్లడవుతున్నాయి. ఇప్పటి వరకు విడుదలైన ట్రెండ్స్ ప్రకారం నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) నేత అనుర కుమార దిస్సనాయకే (55) ముందంజలో ఉన్నారు.



# కూటమి హండ్రెడ్ డేస్ : జగన్ కి బాబు రిటర్న్ గిఫ్ట్

## వైసీపీ బ్యాన్ జగన్ బ్యాన్ అంటూ టీడీపీ

- బాబు ఈ వందవ రోజున ప్రతిపక్ష వైసీపీకి అతి పెద్ద షాక్ ట్రీట్మెంట్ ఇచ్చేశారు
- వైసీపీ అయిదేళ్ళ పాలన నిర్వాకం ఉందని కూడా బాబు సహా అంతా ఆరోపించారు
- ప్రసాదంతో అపచారం చేసింది వైసీపీ అని నమ్మే వారు అంతా పెద్ద ఎత్తున నమ్ముతున్నారు
- వైసీపీని జనంలో విలన్ గా ముందు పెట్టడంలో బాబు సక్సెస్
- ఆ పార్టీని ఒక ప్రధాన వర్గానికి దూరం చేసే రాజకీయం స్టార్ట్ అయిందా అన్న చర్చ

వివరాలు 2లో..

అమరావతి: తెలుగుదేశం కూటమి వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటారని ప్రజల వద్దకు వెళ్ళి తాము చేసిన కార్యక్రమాల గురించి చెబుతారని అంతా అనుకున్నారు. అదే జరుగుతోంది కూడా. అయితే బాబు ఈ వందవ రోజున ప్రతిపక్ష వైసీపీకి అతి పెద్ద షాక్ ట్రీట్మెంట్ ఇచ్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి అనేక రకాలైన శ్వేత పత్రాలు విడుదల చేసి వైసీపీ అయిదేళ్ల పాలనలో ఏపీ ఎంతలా భ్రష్టు పట్టిపోయిందో మీడియా ముఖంగా బాబు చాటు చెప్పారు. మిగతా..2లో

## ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ లేఖ



- తిరుమల లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు
- వాస్తవాలు వెలికితీయాలంటూ ప్రధాని మోదీని కోరిన జగన్
- కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెల్లడి
- సున్నితమైన అంశాన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని విమర్శలు

అమరావతి: తిరుమల లడ్డూ వ్యవ హారంలో తమపై తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రధాని నరేంద్ర


## 15 రోజుల తర్వాత మళ్లీ వస్తాం... నల్ల చెరువు ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు

- నివాస సముదాయాలకు గడువు ఇచ్చిన హైడ్రా
- ఆదివారం 16 షెడ్లను కూల్చివేసిన అధికారులు
- నల్ల చెరువులో 14 ఎకరాల మేర కబ్జా జరిగినట్లు గుర్తింపు




# తెలుగు ప్రజలకు బ్యాడ్ న్యూస్.. హైరిస్క్ జోన్ లో తెలుగు రాష్ట్రాలు

### తెలుగు రాష్ట్రాలు అప్రమత్తం కావాలని కోరారు



- ఒక కార్యక్రమంలో భారత వాతావరణ శాఖ విశ్రాంత డైరెక్టర్ జనరల్ డాక్టర్ కేజే రమేశ్ కీలక వ్యాఖ్యలు
- తెలుగు రాష్ట్రాలు హైరిస్క్ జోన్ లో ఉన్న విషయాన్ని వెల్లడి
- మూడు నాలుగు స్థానాల్లో మహారాష్ట్ర.. కర్ణాటకలు ఉండగా.. ఐదో రాష్ట్రంగా బిహార్ నిలిచింది




అమరావతి : నిజంగానే తెలుగు ప్రజలకు బ్యాడ్ న్యూస్ గా దీన్ని చెప్పాలి. వాతా వరణంలోచోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలు హైరిస్క్ జోన్ లోకి వచ్చాయని చెబుతున్నారు. దీని కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు.. కరువు లాంటి విపత్తులు ఎదుర్కొంటాయని.. అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని హెచ్చరిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా వర్సిటీలో జరిగిన మిగతా..2లో

# ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్

2లో

- నంబూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షకు శ్రీకారం
- 11 రోజుల పాటు కొనసాగనున్న దీక్ష
- అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న పవన్ కల్యాణ్
- ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కళ్యాణ్.. 11 రోజుల పాటు దీక్ష చేయనున్న ఏపీ డిప్యూటీ సీఎం..



కళ్యాణ్. అమృతతుల్యంగా, పరమపవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందని, జంతు అవశేషాలతో మలీనమైందని, విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడిగట్టగలరని అన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు కలత చెందిందని. ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనని. అందులో భాగంగా ఈరోజు నుంచి ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించానన్నారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ అయ్యిందంటూ ఈ దీక్ష చేపట్టారు. ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నంబూరు దశావతార వెంకటేశ్వర స్వామి టెంపుల్‌లో ప్రత్యేక పూజలు చేసి దీక్షకు దిగారు. మిగతా..2లో

### ఇప్పటికే రెండు బిగ్ టాస్క్‌లను ఎదుర్కొన్న కాంగ్రెస్..




ఇక..
రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం.. ఆయనకు పీసీసీ చీఫ్ పదవి ఇవ్వడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా పార్టీ జీవం పోసుకుంది. అనూహ్యంగా పార్టీ ఊపందుకుంది. పార్టీలో రేవంత్ రెడ్డి కీ రోల్ పోషిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ప్రతీ అభ్యర్థి తరపున ప్రచారం చేశారు. రాష్ట్రమంతటా పర్యటించారు.

2లో

## మరో పరీక్షకు సిద్ధమైన కాంగ్రెస్..

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేనా..?బీసీ రిజర్వేషన్ కలిసొచ్చేనా..?

- ప్రత్యేక రాష్ట్రం సాధించిన పేరుతో రెండు సార్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరింది
- పార్టీలోని ముఖ్యనేతలు, కింది స్థాయి నేతలు సైతం పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు
- అటు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులను తీసుకొచ్చి వారితో ప్రచారం చేయించారు
- ప్రతీ జిల్లాల్లోనూ మెజార్టీ స్థానాల్లో వన్ సైడ్ తీర్పు వచ్చింది
- అధికారిక హోదాలో మరో ఎన్నికల టాస్క్‌ను ఎదుర్కోబోతోంది

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ తదుపరి ఇరు తెలుగు రాష్ట్రాల్లోనూ గడ్డు పరిస్థి తులను చవిచూసింది. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినప్పటికీ తెలంగాణలోనూ ఆ పార్టీ ప్రభావం పూర్తిగా కోల్పోయింది. ప్రత్యేక రాష్ట్రం సాధించిన పేరుతో రెండు సార్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరింది. దాంతో ఆ పదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ పేరు కూడా వినిపించకుండా పోయింది. పార్టీలోని ముఖ్యనేతలు, కింది స్థాయి నేతలు సైతం పార్టీని వీడి మిగతా..2లో

## దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేతకు కుట్ర..




2లో

### మధ్యప్రదేశ్‌లోని రైల్ ట్రాక్‌పై 10 డిటనేటర్ల గుర్తింపు..!

- ట్రాక్‌పై డిటనేటర్లను గమనించిన లోక్ పైలట్ వెంటనే రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది
- ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని రైల్వే అధికారులు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేత కుట్ర మరోసారి బయటపడింది. మధ్యప్రదేశ్ లోని సగ్‌పాటా రైల్వేస్టేషన్ దగ్గర ట్రాక్‌పై 10 డిటనేటర్లు మిగతా..2లో

## అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా..




వివరాలు 2లో..

- నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్
- మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నానని చెప్పారు
- టీడీపీ పాలన ఉన్న ఐదేండ్లలో 10 పైసల వాటా మాత్రమే ఇచ్చారు

హైదరాబాద్: అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు.

# తెలుగు ప్రజలకు బ్యాడ్ న్యూస్.. హైరిస్కు జోన్ లో తెలుగు రాష్ట్రాలు

మొదటి పేజి తరువాయి

ఒక కార్యక్రమంలో భారతవాతావరణ శాఖ విశ్రాంత డైరెక్టర్ జనరల్ డాక్టర్ కేజే రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలోనివాతావరణ పరిస్థితులపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వాతావరణ పరిస్థితులకు సంబంధించి తెలుగు రాష్ట్రాలు హైరిస్కు జోన్ లో ఉన్న విషయాన్ని వెల్లడించారు. ఈ క్రమంలో హైరిస్కు జోన్ లో అసోం మొదటి స్థానంలో ఉండగా..రెండో స్థానంలో రెండు తెలుగు రాష్ట్రాలు ఉండటం గమనార్హం. మూడు నాలుగు స్థానాల్లో మహారాష్ట్ర.. కర్ణాటకలు ఉండగా.. ఐదో రాష్ట్రంగా బీహార్ నిలిచింది. వాతావరణ మార్పులతో 2000 నుంచి విపత్తుల తీవ్రత పెరుగుతూ వస్తోంది. తెలంగాణలో ఉత్తర..తూర్పుప్రాంతంలో వర్షపాతం పెరుగుతోందని.. తూర్పు తెలంగాణలోని వరంగల్.. ఖమ్మం జిల్లాల్లో వర్షపాతం పెరగటంతో విజయవాడ.. క్రిష్ణా.. ఏలూరు ప్రాంతాలకు వరద పోటు ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వరదలు.. కరువు.. తుపాన్ల ప్రభావం ఎక్కువగా ఉమ్మడి జిల్లాలైన శ్రీకాకుళం.. విజయనగరం.. ఉభయ గోదావరి.. క్రిష్ణా.. గుంటూరు.. ప్రకాశం.. నెల్లూరు.. కడప జిల్లాలు ఎక్కువగా ప్రభావితం కానున్నట్లు పేర్కొనటం గమనార్హం. ఇప్పటితో పోలిస్తే భవిష్యత్తులో విపత్తుల తీవ్రత మరింత ఎక్కువ అవుతుందన్న ఆయన కీలక సూచన చేవారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రెయిన్ గేజ్ స్టేషన్ల వద్ద ఉన్న సమాచారాన్ని విశ్లేషించుకొని.. తెలుగు రాష్ట్రాలు అప్రమత్తం కావాలని కోరారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ లేఖ

మొదటి పేజి తరువాయి

వెలికితీయాలని తన లేఖలో కోరారు. చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నాడంటూ ఆరోపించారు. 100 రోజుల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ వివాదంతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, తిరుమల సంప్రదాయాలపై అపోహలు పెంచే విధంగా ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇది ఎంతో సున్నితమైన అంశం అని, దీన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని జగన్ తన లేఖలో విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవికి అప్రదిష్ఠ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రధాని మోదీని కోరారు.

# 15 రోజుల తర్వాత మళ్లీ వస్తాం... నల్ల చెరువు ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు

హైదరాబాద్: కూకట్ పల్లిలోని నల్ల చెరువును ఆక్రమించి ఇళ్లు కట్టుకున్న వారికి హైడ్రా అధికారులు 15 రోజుల గడువుతో నోటీసులు జారీ చేశారు. గడువు ముగిసేలోగా ఖాళీ చేసి వెళ్లాలని, ఆ తర్వాత ఇళ్లను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నాడు నల్ల చెరువులోని ఆక్రమణలను హైడ్రా తొలగించిన విషయం తెలిసిందే. అక్కడున్న వ్యాపార సముదాయాలను శనివారం ఖాళీ చేయించిన అధికారులు... ఆదివారం ఉదయం నుంచే బుల్డోజర్లతో తొలగింపు చేపట్టారు. మొత్తం 16 షెడ్లను నేలమట్టం చేశారు. నివాస సముదాయాల కూల్చివేతను తాత్కాలికంగా ఆపారు. అక్కడ ఉంటున్న వారికి 15 రోజులు గడువు ఇచ్చారు. ఆలోగా ఆక్రమణలను తొలగించాలని చెప్పారు. గడువు ముగిసినా అలాగే ఉంటే మాత్రం తామే కూల్చివేస్తామని తేల్చిచెప్పారు. నల్ల చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు కాగా, 14 ఎకరాలు కబ్జాకు గురైనట్లు అధికారులు గుర్తించారు. శుక్రవారం సర్వే నిర్వహించిన హైడ్రా అధికారులు శనివారం రాత్రి షెడ్లలో నివాసితులను ఖాళీ చేయించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే జేసీబీ, బుల్డోజర్లతో భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.

బాధితుల కన్నీళ్లు...

కూకట్ పల్లి నల్ల చెరువు ఆక్రమణల తొలగింపు సందర్భంగా బాధితులు కంటతడి పెడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని హైడ్రా అధికారులపై బాధితులు మండిపడుతున్నారు. ఇంట్లోని విలువైన సామాన్లు కూడా తీసుకోనివ్వలేదని, పోలీసులతో తమను అడ్డుకున్నారని వాపోయారు. సంవత్సరాల తరబడి నివాసం ఉన్న షెడ్లను కళ్ల ముందే కూల్చేస్తుంటే బాధితులు కన్నీరు పెట్టడం చూపరులను కలచివేసింది. రెక్కల కష్టంతో తినీతినకా పొదుపు చేసిన సొమ్ముతో ఓ గూడు ఏర్పరుచుకున్నామని, ఇప్పుడు అధికారులు దానిని కూల్చేస్తున్నారని బాధితులు రోదిస్తూనే మీడియాతో చెప్పారు.

# ఇరాన్ బొగ్గు గనిలో పేలుడు.. 30 మంది కార్మికులు దుర్మరణం

ఢిల్లీ : ఇరాన్ లోని ఓ బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించింది. శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో ఈ ఘోరం చోటుచేసుకుంది. దీంతో లోపల పనిచేస్తున్న కార్మికులలో 30 మంది చనిపోయారు. మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు.. గాయపడ్డ కార్మికులను స్థానిక ఆసుపత్రులకు తరలించారు. బొగ్గు గని టన్నెల్ లో కార్మికులు పనిచేస్తుండగా అకస్మాత్తుగా పేలుడు సంభవించిందని సమాచారం. మీథేన్ గ్యాస్ లీక్ కావడమే పేలుడుకు దారి తీసిందని గాయపడ్డ కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో గనిలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. మరికొంతమంది కార్మికులు లోపల చిక్కుకుపోయారని అనుమానం వ్యక్తం చేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, లోపల చిక్కుకున్న కార్మికులను క్షేమంగా బయటకు తీసుకొస్తామని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన బొగ్గు గని ఇరాన్ రాజధానికి సుమారు 540 కిలోమీటర్ల దూరంలోని తబాస్ లో ఉంది. కాగా, ఇరాన్ లో గతంలోనూ బొగ్గు గని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 2017లో ఓ బొగ్గు గనిలో జరిగిన పేలుడుకు 42 మంది కార్మికులు బలయ్యారు. 2013లో రెండు గనులలో జరిగిన ప్రమాదాలలో 11 మంది, 2009లో జరిగిన మరో ప్రమాదంలో 20 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

# హెచ్ఐవీకి టీకా వచ్చేసింది.. వారం వ్యవధిలో రెండు డోసులు

మొదటి పేజి తరువాయి


వైరస్ తరచూ మ్యుటేషన్‌కు లోనవుతుండటంతో ఈ వ్యాధిని నయం చేయడం కుదరట్లేదు. శక్తిమంతమైన ఔషధాలు, ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన ఏడు వ్యాక్సిన్ డోసులతో ప్రభావం కూడా అంతంత మాత్రంగానే ఉన్నది. దీంతో అమెరికాలోని ఎంఐటీ పరిశోధకులు హెచ్ఐవీ నియంత్రణకు ఓ టీకాను అభివృద్ధి చేశారు.

వారం వ్యవధిలో రెండు డోసులు

హెచ్ఐవీ నియంత్రణ కోసం ఈ టీకాను వారం వ్యవధిలో రెండు మోతాదులుగా ఇస్తారు. తొలి డోసులో 20 శాతం వ్యాక్సిన్‌ను, రెండో డోసులో 80 శాతం వ్యాక్సిన్‌ను రోగికి వేస్తారు. స్వల్ప వ్యవధిలో ఇచ్చే ఈ రెండు డోసులతో వైరస్ మ్యుటేషన్ జరిగేలోగా టీకా తన పనిని చేస్తుందని, రోగ నిరోధక వ్యవస్థను కూడా ఉత్తేజితం చేస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో సానుకూల ఫలితాలు వచ్చినట్టు వెల్లడించారు. 'ఇంట్రెస్టింగ్ ఇంజినీరింగ్' ఈ వివరాలను వెల్లడించింది.

# దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేతకు కుట్ర...

మొదటి పేజి తరువాయి




లభించడం తీవ్ర కలకలం రేపింది. జమ్ము కశ్మీర్ నుంచి కర్నాటకకు వస్తున్న ఆర్మీ ట్రైన్‌కు పెను ముప్పు తప్పింది. ట్రాక్‌పై డిటనేటర్లను గమనించిన లోక్ పైలట్ వెంటనే రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని రైల్వే అధికారులు ప్రకటించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ సమీపంలో మరో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్‌ను చూసిన గూడ్సు రైలు డ్రైవర్ వెంటనే ఆపేశాడు.. కాన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఈ గూడ్స్ రైలు వెళ్తుండగా ప్రమాదం తప్పింది. ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ నెలరోజుల్లో రెండోసారి ఇలాంటి ఘటన వెలుగు లోకి వచ్చింది. కొద్దిరోజుల క్రితమే బివాని నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న రైలుకు పెనుప్రమాదం తప్పింది. ట్రాక్‌పై సిలిండర్ ఉండడంతో ట్రైన్‌ను ఆపేశాడు కాళింది ఎక్స్‌ప్రెస్ డ్రైవర్. ఇక ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో రైలు ప్రమాదానికి పన్నిన కుట్ర భగ్నమైంది. ఉత్తరాఖండ్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న బల్వంత్ ఎన్‌క్లేవ్ కాలనీ వెనుక నైనీ జన్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణిస్తున్న ట్రాక్‌పై పాత 7 మీటర్ల పొడవైన టెలికాం స్తంభాన్ని ఉంచారు దుండగులు. ఇంతలో డెహ్రాడూన్ (దూన్) ఎక్స్‌ప్రెస్ అక్కడి నుండి వెళుతోంది. రైల్వే ట్రాక్‌పై స్తంభాన్ని చూసిన రైలు లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తప్పిందిదం తప్పిం. రైల్వే ట్రాక్‌పై స్తంభం ఉన్నట్టు సమాచారం అందుకున్న జీఆర్పీ, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాక్‌పై ఉన్న పిల్లర్‌ను అధికారులు తొలగించారు. ఆ తర్వాత రైలు ముందుకు సాగింది. అంతకుముందు ఘాజీపూర్‌లో రైల్వే ట్రాక్‌పై పెద్ద చెక్క దిమ్మెను ఉంచారు. ఫ్రీడమ్ ఫైటర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌ను ఢీకొట్టింది. అయితే రైలు పట్టాలు తప్పకుండా లోకో పైలట్ కాపాడారు. ఈ వరుస ఘటనలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైళ్ల పేల్చివేత కుట్రలపై యన్ఐఎ దర్యాప్తు చేపట్టింది.

# కూటమి హండ్రెడ్ డేస్ :జగన్ కి బాబు రిటర్న్ గిఫ్ట్

మొదటి పేజి తరువాయి



అంతే కాదు ఏపీలో ఇటీవల సంభవించిన భారీ వరదలతో బెజవాడ మునిగింది. దాంతో బుడమేరు చుట్టూ ఆక్రమణలు జరిగాయని దానికి వైసీపీ ప్రభుత్వమే కారణం అని కూడా కూటమి పెద్దలు ఆరోపించారు. ఉమ్మడి విశాఖ జిల్లా అచ్యుతాపురంలోని ఒక సెజ్ లో జరిగిన పేలుడు ఘటన వెనక కూడా వైసీపీ అయిదేళ్ళ పాలన నిర్వాకం ఉందని కూడా బాబు సహా అంతా ఆరోపించారు. ఇలా ఈ వంద రోజులలో వైసీపీ కూటమి వందకు వంద తప్పులను ఎత్తి చూపడంతో టీడీపీ కూటమి సర్కార్ పూర్తిగా సక్సెస్ అయింది. దానిని పీక్స్ కి తీసుకుని వెళ్ళేలా వైసీపీ చేసిన వందవ తప్పు ఇదని అంటూ లడ్డూ ప్రసాదంతో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెను వాడారని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు చేసిన ప్రకటన మాత్రం ఏకంగా ఏపీనే కాదు ప్రపంచాన్నే కుదిపేసింది. ఎక్కడ చూసినా తిరుపతి లడ్డూ గురించే చర్చించుకోవడం జరుగుతోంది. మొదట్లో దీని సీరియస్ నెస్ తెలియక వైసీపీ కొంత లైట్ తీసుకున్నా కూడా ఆ తరువాత వేగంగా రియాక్ట్ అయింది. హైకోర్టులో పిటిషన్ వేయడం ద్వారా సమగ్రమైన విచారణను ఈ ఘటన మీద జరిపించాలని కోరడం వైసీపీ తెలివైన ఆలోచనగానే చూడాలి. అదే టైం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అలాగే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కి లేఖ రాసి విచారణ కోరుతామని జగన్ ప్రకటించారు. అయితే వాటి సంగతి అలా ఉంటే గత నాలుగు రోజులుగా వైసీపీ బ్యాన్ జగన్ బ్యాన్ అంటూ టీడీపీ అనుకూల మీడియాలో పెద్ద ఎత్తున చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీని డైరెక్ట్ గా టార్గెట్ చేస్తున్నారు. లడ్డూ ప్రసాదంతో అపచారం చేసింది వైసీపీ అని నమ్మే వారు అంతా పెద్ద ఎత్తున నమ్ముతున్నారు. దీంతో వైసీపీ ఇరకాటంలో పడుతోంది. ఇక జగన్ స్వతహాగా క్రిస్టియన్ కావడంతో కూడా ఈ వివాదంలో అగ్గి రాజుకోవడం, వైసీపీ మీద అన్ని వేళ్ళూ చూపించడానికి కారణం అవుతోంది. దానికి తోడు వైసీపీ అయిదేళ్ళ పాలనలో ఆలయాల విధ్వంసం వంటివి చోటు చేసుకోవడంతో ఆ పార్టీని ఒక ప్రధాన వర్గానికి దూరం చేసే రాజకీయం స్టార్ట్ అయిందా అన్న చర్చ సాగుతోంది. వైసీపీకి ఇది కఠినమైన అగ్ని పరీక్షగానే అంటున్నారు. వైసీపీ ఇపుడు దీని నుంచి ఎలా బయటపడాలని చూస్తోంది. ఒక విధంగా ఉక్కిరి బిక్కిరి అవుతోంది. పూర్తి స్థాయి విచారణ జరిగి అసలు నిజాలు బయటకు వస్తే అప్పటి సంగతేమో కానీ ప్రస్తుతానికి అయితే వైసీపీని జనంలో విలన్ గా ముందు పెట్టడంలో బాబు సక్సెస్ అయ్యారు అని అంటున్నారు. ఆ విధంగా బాబు హండ్రెడ్ డేస్ కూటమి సెలబ్రేషన్స్ లో జగన్ కి ఇచ్చిన పవర్ ఫుల్ రిటర్న్ గిఫ్ట్ అని అంటున్నారు. సెంటిమెంట్ దెబ్బతో వైసీపీని కార్నర్ చేసేసారు. దీని నుండి విప్పుకుని బయటపడడం అన్నది వైసీపీకి ఇపుడు కత్తి మీద సాముగా ఉంది. వైసీపీ ఆత్మ రక్షణలో పడిపోయింది. ఎలా ముందుకు వెళ్ళాలి అన్నది ఆ పార్టీలో అంతర్మధనం సాగుతోంది. ఏది ఏమైనా చంద్రబాబు అపర చాణక్యుడు అన్నది మరో మారు రుజువు అయింది. తనను ఏడాది క్రితం సెప్టెంబర్ నెలలో జైలులో పెట్టించిన జగన్ కి అదే సెప్టెంబర్ నెలలో కోలుకోలేని విధంగా రాజకీయ దెబ్బ తీశారు అని అంటున్నారు. చూడాలి మరి దీని ఫలితాలు పర్యవసానాలు ఎలా ఉంటాయో. దీనికి లాజికల్ ఎండ్ ఎలా పడుతుందో కూడా చూడాలి.

# ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి



అంతకు ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 11 రోజుల దీక్ష అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించు కుంటారు పవన్. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ కావడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ తాను ప్రాయశ్చిత దీక్ష చేపడుతున్నట్లు శనివారం ప్రకటించారు పవన్ కళ్యాణ్. అమృతతుల్యంగా, పరమపవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందని, జంతు అవశేషాలతో మలీనమైందని, విశృంఖల మనస్కులే ఇలాంటి పాపానికి ఒడిగట్టగలరని అన్నారు. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు కలత చెందిందని. ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందేనని. అందులో భాగంగా ఈరోజు నుంచి ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించానని అన్నారు పవన్ కళ్యాణ్.

"ఏడుకొండలవాడా..! క్షమించు.. 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష

అమృతతుల్యంగా.. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం- గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైంది. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించాను. 22 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతాను. 11 రోజులపాటు దీక్ష కొనసాగించి అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటాను. 'దేవదేవా%ొ% నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమ'ని వేడుకుంటాను. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే- తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోంది. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది.

ధర్మో రక్షతి రక్షితః" అంటూ ట్వీట్ చేశారు.

# మరో పరీక్షకు సిద్ధమైన కాంగ్రెస్.. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేనా..?బీసీ రిజర్వేషన్ కలిసొచ్చేనా..?

మొదటి పేజి తరువాయి



ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. దాంతో ఉన్న కేడర్‌లో రోజురోజుకూ మనోస్థైర్యం దెబ్బతింది. అలా.. రెండు టర్మ్‌ల ఎన్నికల్లోనూ పార్టీకి పరాభావం తప్పలేదు. ఇక.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం.. ఆయనకు పీసీసీ చీఫ్ పదవి ఇవ్వడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా పార్టీ జీవం పోసుకుంది. అనూహ్యంగా పార్టీ ఊపందుకుంది. పార్టీలో రేవంత్ రెడ్డి కీ రోల్ పోషిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ప్రతీ అభ్యర్థి తరఫున ప్రచారం చేశారు. రాష్ట్రమంతటా పర్యటించారు. అటు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులను తీసుకొచ్చి వారితో ప్రచారం చేయించారు. ఫైనల్‌గా ఫలితం సాధించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ అటు పార్లమెంట్ ఎన్నికల్లో హవా కొనసాగించింది. 8 పార్లమెంట్ స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఊపు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి కలిసొచ్చిందని చెప్పొచ్చు. అయితే.. ఇప్పటికే రెండు బిగ్ టాస్క్‌లను ఎదుర్కొన్న కాంగ్రెస్.. ఇప్పుడు అధికారిక హోదాలో మరో ఎన్నికల టాస్క్‌ను ఎదుర్కోబోతోంది. అవే స్థానిక సంస్థల ఎన్నికలు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద టాస్క్ కాబోతున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ జిల్లాల్లోనూ మెజార్టీ స్థానాల్లో వన్ సైడ్ తీర్పు వచ్చింది. చాలా పంచాయతీలపై గులాబీ జెండాలే రెపరెపలాడాయి. ఇంకా.. వందల సంఖ్యలో పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అవి కూడా బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. అయితే.. గతంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రభావం చూపిన దాఖలాలు లేవు. ఇప్పుడు రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రావడంతో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందా..? లేదా..? అనే చర్చ జోరుగా సాగుతోంది. లోకల్ బాడీస్ ఎన్నికల్లో ఆ పార్టీ సత్తా చాటితేనే పార్టీకి మరింత బలం పెరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే.. అసెంబ్లీ ఎన్నికల వేళ బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆ పార్టీ చెప్పింది. తన మేనిఫెస్టోలోనూ పొందుపరిచింది. కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల సమయం ముగిసింది. గత జనవరి 31తోనే సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దాంతో అప్పటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు బీసీ రిజర్వేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థలు నిర్వహించాలని అటు ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి. ఇటు ప్రభుత్వం పెద్దలు కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలకు పోతామని చెప్పారు. అయితే.. బీసీ రిజర్వేషన్లు అమలైతే రాష్ట్రంలో బీసీలకు స్థానాలు పెరుగుతాయి. బీసీ రిజర్వ్‌డ్ సంఖ్య పెరుగుతుంది. దాంతో ఈ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తుందా..? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. బీసీ రిజర్వేషన్లను ఆ పార్టీ ఏ మేరకు సద్వినియోగం చేసుకొని.. ఏ మేరకు ఫలితాలు సాధిస్తుందా..? అని జోరుగా చర్చ నడుస్తోంది.

# అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా..

మొదటి పేజి తరువాయి

వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నానని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం.. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే.. తాను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రాడానికి మంత్రిగారికి ఇబ్బంది ఉంది అంటే డేట్, టైం ఫిక్స్ చేయండి ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం. మంత్రిగారికి, ముఖ్యమంత్రికి ఒకటే చెప్తున్నానని.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణి అద్భుత ప్రగతి సాధించిందని కేటీఆర్ అన్నారు. పదేండ్లలో సింగరేణి లాభాలు గణనీయంగా పెరిగాయన్నారు. లాభాల్లో కార్మికుల వాటా పెంచుకుంటూ వచ్చామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పది పైసల వాటా మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. టీడీపీ పాలన ఉన్న ఐదేండ్లలో 10 పైసల వాటా మాత్రమే ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో 11 పైసల నుంచి 20 పైసల వరకు మాత్రమే ఇచ్చారన్నారు. 1999 నుంచి 2014 వరకు కేవలం రూ.376 కోట్లు మాత్రమే సింగరేణి కార్మికులకు ఇచ్చారు. కాంగ్రెస్ పాలనతో లాభాలు ఎన్నడూ రూ.400 కోట్లు దాటలేదు. లాభాలను వెయ్యి కోట్లు దాటించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే. తొమ్మిదిన్నరేండ్లలో తాము రూ.2,780 కోట్లు ఇచ్చామని చెప్పారు 2022-23లో సింగరేణి లాభాల్లో కార్మికులకు 32 శాతం వాటా ఇచ్చాం. సగటున ఒక్కో కార్మికుడికి రూ.లక్షా 60 వేలు చెల్లించాం. సింగరేణిని, కార్మికులను ముఖ్యమంత్రి వెన్నుపోటు పొడుస్తున్నడు. కార్మికుల రెక్కల కష్టాన్ని కాంగ్రెస్ సర్కార్ దోచుకుంటున్నది. 33 శాతం వాటా ఇస్తున్నామని సీఎం తప్పుడు ప్రకటనలు చేస్తున్నడు. సింగరేణి లాభాలు రూ.4701 కోట్లు అయితే 33 శాతం వాటా ఇచ్చామంటున్నారు. కార్మికులకు రూ.1551 కోట్లు బోనస్ ఇవ్వాలి. ఒక్కో కార్మికుడికి రూ.3.70 లక్షలు రావి. కానీ రూ.లక్షా 90 వేలు మాత్రమే ఇస్తున్నరు. 16 శాతం మాత్రమే ఇస్తున్నామని కాంగ్రెస్ ఒప్పుకోవాలి. సింగరేణి కార్మికులను మోసం చేయకండి. స్పష్టంగా చెప్పండి' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాన్ని గెలిపించినందుకు మీరిచ్చేది ఇదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరిపై సీపీఐ కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడకపోతే సింగరేణిని ప్రైవేటుపరం చేస్తారన్నారు. ఈ కుట్రను కార్మికులు గుర్తించాలన్నారు. తాము చెప్పినదాంట్లో తప్పుంటే ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

# గన్నులతో వచ్చి కెమెరాలు తీసుకుని వెళ్లిపొమ్మన్నారు.. ఆల్ జజీరా ఆఫీసులో ఇజ్రాయెల్ సోల్జర్ల దాడి

మొదటి పేజి తరువాయి




ఓ మీడియా సంస్థపై దాడి చేసింది. భారీగా ఆయుధాలు ధరించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) సైనికులు అల్ జజీరా ఆఫీసులోకి చొచ్చుకెళ్లారు. అక్కడున్న జర్నలిస్టులను కెమెరాలు తీసుకుని ఉన్నఫళంగా ఆఫీసును ఖాళీ చేయాలని ఆదేశించారు. ఇదంతా ప్రత్యక్ష ప్రసారం జరుగు తున్నప్పటికీ వారు వెనకాడలేదు. ముఖానికి మాస్క్ తగిలించుకున్న సైనికులు ఆయుధాలతో తమను బెదిరించి ఖాళీ చేయించారని ఆల్ జజీరా సిబ్బంది వాపోయారు. ఈ సందర్భంగా ఓ సైనికుడు చెప్పిన మాటలను ఆల్ జజీరా జర్నలిస్టులు లైవ్ లో వెల్లడించారు. 45 రోజుల్లోగా ఆల్ జజీరా ఆఫీసును క్లోజ్ చేయాలంటూ కోర్టు ఆదేశించిందని గుర్తుచేస్తూ.. ఇక్కడున్న వారంతా కెమెరాలన్నీ తీసుకుని బయటకు వెళ్లిపోవాలని సదరు సైనికుడు అరబిక్ లో చెప్పాడన్నారు. కాగా, జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించిందంటూ తమ దేశంలో ఆల్ జజీరా మీడియా సంస్థను ఇజ్రాయెల్ గతంలోనే బ్యాన్ చేసింది. గత మే నెలలో జెరూసలెంలోని ఓ హోటల్ లో నిర్వహిస్తున్న ఆల్ జజీరా ఆఫీసుపైనా ఇజ్రాయెల్ అధికారులు దాడి చేశారు. ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులలో ఆల్ జజీరా జర్నలిస్టు ఇస్మాయిల్ అల్ గౌహల్ మరణించారు. అయితే, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ గాజా సరిహద్దుల్లో హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో ఇస్మాయిల్ కూడా పాలుపంచుకున్నాడని ఇజ్రాయెల్ మిలటరీ ఆరోపిస్తోంది. హమాస్ ఆదేశాలతో ఆ ఉగ్రవాద సంస్థకు చెందిన నుఖుబా యూనిట్ అక్టోబర్ 7 దాడికి పాల్పడిందని, ఇస్మాయిల్ కూడా ఈ యూనిట్ సభ్యుడేనని వాదిస్తోంది. ఇదిలా ఉండగా.. వెస్ట్ బ్యాంక్ లో ఆదివారం ఇజ్రాయెల్ సైనికులు తమ ఆఫీసులోకి చొచ్చుకెళ్లి తమ సిబ్బందిని బలవంతంగా ఖాళీ చేయించడంపై ఆల్ జజీరా యాజమాన్యం మండిపడింది. మీడియాను ఇజ్రాయెల్ ఉక్కుపాదంతో అణచివేస్తోందని ఆరోపించింది

# శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలు.. తదుపరి అధ్యక్షుడిగా దిస్సనాయకే!



మొదటి పేజి తరువాయి

ఆయనే కనుక విజయం సాధిస్తే తొలి వామపక్ష దేశాధినేతగా రికార్డులకెక్కుతారు. ప్రస్తుతం ఉన్న లీడ్స్ ఇలాగే కొనసాగితే దిస్సనాయకే శ్రీలంక 9వ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడిగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తారు. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో గత రాత్రి పది గంటల నుంచి ఈ ఉదయం 6 గంటల వరకు దేశంలో కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఇప్పుడు దీనిని ఈ మధ్యాహ్నం వరకు పొడిగించారు. మరోవైపు, ప్రభుత్వం రేపు ప్రత్యేక సెలవు ప్రకటించింది. ఇటీవల దేశంలో సంభవించిన ఆర్థిక సంక్షోభం తర్వాత జరుగుతున్న తొలి అధ్యక్ష ఎన్నిక కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, ప్రతిపక్ష నేత, సమగి జన బలవేగయ (ఎస్‌జేబీ)కి చెందిన నేత సజిత్ ప్రేమదాస, జనతా విముక్తి పేరమున పార్టీకి చెందిన మార్క్సిస్ట్ నేత, అనుర కుమార దిస్సనాయకే సహా మొత్తం 39 మంది అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడ్డారు.

## ముళ్ళపదలతో మూసుకుపోయిన ఆర్ అండ్ బి రహదారి ఇబ్బందులు పడుతున్న పాదాచారులు పాఠశాల విద్యార్థులు



సిద్ధవటం, సెప్టెంబర్ 23(శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం నుండి వెలుగుపల్లి వరకు వెళ్ళు రహదారి ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా రహదారి చాలా ఇరుకుగా మారిపోయింది ప్రయాణికులు పాఠశాల విద్యార్థులు, పాదాచారులు, చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ రహదారి గుండా రాత్రి వేళల ప్రయాణించే పాదచారులు పాముల బెడదతో భయాందోళన




చెందుతున్నారు రాత్రి వేళల్లో రహదారిపై పాములు నిద్రిస్తూ ఉంటాయని పాదాచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ గ్రామాల నుండి ప్రతిరోజు ఉదయాన్నే విద్యార్థులు కొంతమంది బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ బస్సులో ప్రయాణిస్తూ తుంటారు మరికొందరు సైకిళ్లలో, ప్రయాణించేటప్పుడు కండ్లకు తగులుతున్నాయని పెదవిరిపి చేస్తున్నారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలు బాధలను వెలబుచ్చుతున్నారు ఆర్ అండ్ బి ఏ ఈ, గంగిరెడ్డి ని వివరణ కోరగా జంగాలపల్లె గ్రామపంచాయతీ రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను పూర్తిగా తొలగించడానికి త్వరలో త్వరలో చేపడుతామని ఆయన తెలియజేశారు.

## సి.డబల్యూ. సి జట్ల కార్మికులకు పని కల్పించండి

### రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కు యూనియన్ నాయకులు వినతి....



రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్) : :లాలాచెరువు సి.డబల్ యూ. సి గౌడన్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పని కల్పించాలని కోరుతూ రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ నాయకత్వం లో సోమవారము ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారికి వినతి పత్రం అందజేశారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25 న విజయవాడలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనహర్ గారిని కలిసి ఈ విషయం గురించి ఆయనకు వివరించడం జరుగుతుంది అని తెలిపారు..ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ 1964 సంవత్సరాల నుంచి లాలాచెరువు సి. డబల్ యు. సి గౌడన్ లో 150 మంది ది సౌత్ సెంటరల్ రైల్వే లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యం లో పనిచేస్తున్నామని అన్నారు. గతం లో ఎఫ్. సి. ఐ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ తమ రైస్ ను ఈ గౌడన్ లో పెట్టే వారు అప్పుడుఅ విధంగా మాకు పని వుండేది అన్నారు కానీ గత ఐదు సంవత్సరాల నుండి రైస్ కానీ ఏ ఇతర సామగ్రి గాని సరఫరా చేయలేదని దీనితో పని లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని మధు తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు పని కల్పించాలని మధు డిమాండ్ చేశారు మంత్రి ని కలిసిన వారి లో జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు , సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు , జట్ల సంఘము కార్యదర్శి సప్ప రమణ , సి.డబల్ యు. సి పెద్ద మేస్త్రీ బి సత్తిబాబు, కె ముత్యాల నాయుడు, జి కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పడాల మృతికి ప్రెస్ క్లబ్ సంతాపం...



రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్) : :తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కోస్తా సమయం సంపాదకులు సీనియర్ పాత్రికేయులు పడాల వీరభద్రరావు మృతికి సంతాపంగా సోమవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సారథి ఆధ్వర్యంలో స్థానిక గణేష్ ప్రెస్ క్లబ్ నందు సంతాప సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో ముందుగా పడాల వీరభద్రరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సంతాప సభలో అధ్యక్షులు సారథి మాట్లాడుతూ పడాల వీరభద్రరావు మృతి రాజమండ్రి పాత్రికేయ లోకానికి తీరనిలోటని ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమని ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయని పడాల కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్,మండేల శ్రీరామ్ మూర్తి,శైలేంద్ర, శ్రీనివాస్ యాదవ్,రమేష్ రాజా,సారథి,రాము,రత్నకిషోర్,సోమరాజు,గోపి, ఫోటోగ్రాఫర్ సత్యనారాయణ, రాజమహేంద్రి విద్యాసంస్థలు అధినేత టీకే విశ్వేశ్వర్ రెడ్డి, కోస్తా సమయం ఉపసంపాదకులు చీకట్ల శివన్నారాయణ, యర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జంకె వెంకటరెడ్డి ని పరామర్శించిన దద్దాల



కనిగిరి ఆర్ సి ఇంచార్జి, (శుభోదయం న్యూస్):అనారోగ్య కారణాల వలన హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటి పర్తి చంద్రశేఖర్ పరామర్శించారు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

# కందుకూరు మండలం మెపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా పలు ఇళ్లకు వెళ్లి, ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించడం తోపాటు ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ పెంపుదల, మెగా %ణుాజ%, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటవ తేదీన జీతాలు లాంటి ఎన్నో హామీలను ఈ వంద రోజుల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. చంద్రబాబు గారు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. పంచాయతీల్లో ఇకనుంచి అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఇంటూరి నాగేశ్వరరావు గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేము జవాబు దారీగా ఉండదలుచుకున్నాం. అధికారులు బాధ్యతగా, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలి. ప్రభుత్వ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి.ఎమ్మెల్యే ఇంటూరి నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్లతో ప్రతిపాదనలు పంపము త్వరలో నిధులు విడుదలవుతాయి. రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలి. కౌలు రైతులందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే, ప్రకృతి వైపరీత్యాల పల్ల పంట నష్టపోయినప్పుడు తప్పక సాయం అందుకోవచ్చు. స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నాగేశ్వరరావు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని 1.8 నుంచి 4.3 లక్షలకు పెంచడం జరిగింది. తాగునీటి పథకాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. డ్వాక్రా సంఘాలకు 3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని పది లక్షలకు పెంచడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై త్వరలో జరగబోయే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, తహసిల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం తుగ్గలి టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు

### మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు......



తుగ్గలి, సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందిస్తుందని టీడీపీ మండల అధ్యక్షులు ఆర్.తిరుపాల్ నాయుడు మరియు తుగ్గలి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రాంకొండ మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు అన్నారు.తుగ్గలి మండలంలోని రాంపల్లి గ్రామం మరియు రాంకొండ గ్రామం కడమకుంట్ల గ్రామాలలో సోమవారం రోజున పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు రాంపల్లి, రాంకొండ, కడుమకుంట్ల గ్రామాలలో టీడీపీ తుగ్గలి మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు,రాంకొండ గ్రామ మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు. టీడీపీ తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటుందన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులైన అవ్వతాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000, రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరు పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, నిరుద్యోగులైన యువతకు



బంగారు భవిష్యత్తుకు మెగా డీఎస్సీ,ప్రజల సొంత భూమి స్థిరాస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,విజయవాడలోని వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయడంతో పాటు మరో సంక్షేమ పథకాలను అందించేందుకు మన ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.కేంద్రంలోను రాష్ట్రంలోను ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ఈ ప్రభుత్వాలు ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంకొండ గ్రామ సచివాలయం సిబ్బంది అగ్రికల్చర్ అధికారి రవికుమార్.విలేజ్ సర్వేయర్ శివుడు నాయక్.విలేజ్ రెవిన్యూ అధికారి శ్రీనివాసులు.వెల్ఫేర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి.ఏ ఎన్ ఎం. విశాలాక్షి.మరియు టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బి. ప్రసాద్.మార్చిక్కం మహేష్.తోలు శేఖర్. హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ షేక్ అమీనా బేఘం. ఐ. టీడీపీ నాయకులు హెచ్. నాగరాజు. ఎం. మోహన్. జనసేన కార్యకర్తలు బి. తేజ. ఇమామ్. సలీమ్. మరియు రాంపల్లి గ్రామ సచివాలయం అధికారులు,పంచాయతీ కార్యదర్శి మనోహర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన్,వెటర్నరీ అసిస్టెంట్ రవితేజ, డిజిటల్ అసిస్టెంట్ భారతి,వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతిమ,ఏ.ఎన్.ఎం రోజా, విలేజ్ సర్వేయర్ రాజేశ్వరి,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్.హేమాద్రి నాయుడు, యర్రబాట్ల లక్ష్మన్న,రామాంజనేయులు మరియు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా సోమవారం రోజున మండల పరిధిలోని కడుమకుంట్ల గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పడి వందరోజుల సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ,ఈ వంద రోజుల్లో చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ శభాష్ పురం గ్రామ టిడిపి నాయకులు,అధికారులు గ్రామపంచాయతీలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మరియు సచివాలయ సిబ్బంది శభాష్ పురం పంచాయతీ టీడీపీ నాయకులు తలారి శ్రీరాములు,గంగసాని ఆది నారాయణ,గంగసాని మోహన్, గుడిసెగుప్పరాళ్ల సోమశేఖర్ గౌడ్, గోరంట్ల హనుమంతు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 39 అర్జీల స్వీకరణ




రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్) : :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... అర్జీలకు నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 39 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.ఈ ప్రజా సమస్యల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్స్పెక్టర్( ఎస్.బి) శ్రీ అనసూరి శ్రీనివాసరావు గారు, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ అలీ ఖాన్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు బిక్షతోనే వైకాపా నేతలు గ్రామాల్లో ఉంటున్నారని గుర్తెరగాలి :ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



రెంటచింతల(శుభోదయం న్యూస్): అరాచకశక్తులుగా గ్రామాల్లో విధ్వంసానికి పాల్పడిన వైకాపా నేతలు నేడు ఆయా గ్రామాల్లో ఉంటున్నారంటే అది చంద్రబాబు బిక్షతోనే అన్నది గురైరిగి మసలుకోవాలని,ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుంటే ఇబ్బందులు తప్పవని వైకాపా శ్రేణులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్ లో వైకాపా అరాచక శక్తుల చేతిలో నేలమట్టం అయిన ముఖద్వారానికి వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిగిన పునర్నిర్మాణం కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రారంభంలోనే నేత జగన్ ప్రజా వేదికను కూల్చి వేస్తే వారి అనుచరులు నేతబాటలోనే వ్యవహరిస్తూ గ్రామాల్లో విధ్వంసాలకు పాల్పడ్డారన్నారు. గడచిన ఐదేళ్లలో అభివృద్ధిని విస్మరించి అరాచకానికి పాల్పడిన వైకాపా ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు.ఇంకా కొందరు వైకాపా నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, తమ చేతగానితనంగా భావించవద్దని, సహనానికి హద్దు ఉంటుందని తెదేపా కార్యకర్తలపై చేయి చేసుకుంటే యాక్షన్ కు రియాక్షన్ వెంటనే ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడుచపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, దండే శివయ్య, ఏచూరి వెంకట సైదయ్య, నాళం బాబు, సిద్దయ్య, మల్లయ్య యాదవ్, షేక్ బుజ్జి,చేర్రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల పాలనలో అన్ని వర్గాలకు మేలు



రెంటచింతల(శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ఎన్నో పథకాలు,మార్పులు తీసుకొచ్చి అన్ని వర్గాలకు మేలు చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పశర్లపాడు గ్రామంలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని



మాట్లాడారు. పింఛన్ల పెంపు, ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనం చెల్లింపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణతో రూ.5 కే భోజనం వంటి పథకాలు చేపట్టామన్నారు. దీపావళికి ఉచిత గ్యాస్ బండలు, తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవుతాయన్నారు.వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే సాధించిందన్నారు. నిత్య శ్రామికుడిగా, అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలతో, పరిపాలనా దక్షతతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా కూటమి పాలన సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే గ్రామాల్లో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారన్నారు. సంక్షోభంలోనూ చంద్రన్న పాలనలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించి వంద రోజులు పూర్తిచేసుకోవడం జరిగిందని ప్రజలు మెచ్చేలా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందన్నారు. అనంతరం అధికారులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన మంచిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి,తహసీల్దార్ కరుణాకర్,ఎంపీడీవో మహాలక్ష్మి, గ్రామ టిడిపి నేతలు కావూరి నాగయ్య, నల్లబిరుదు నరసింహారావు, బోడపాటి రామకృష్ణ, సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొందిమడుగులలో పునః ప్రారంభమైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఎస్ డబ్ల్యూపిసి....




తుగ్గలి, సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్):తుగ్గలి మండలం పరిధిలోని బొంది మడుగుల గ్రామంలో పత్తికొండ నియోజకవర్గపు శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ యండ చౌడప్ప, సర్పంచ్ సలహాదారులు ఎస్ ప్రతాప్ యాదవ్ గ్రామ సచివాలయం సిబ్బంది నేత్రుత్వంలో స్వచ్ఛ భారత్ షెడ్లను పూజా కార్యక్రమాలతో మళ్ళీ సోమవారం పునః ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రెసిడెంట్ సలహాదారులు ఎస్ ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో నిర్మించిన చెత్త సేకరణ షెడ్లను గత ప్రభుత్వం ఎటువంటి అవసరాలకు ఉపయోగించకుండా నిరూపయోగంగా ఉంచడంతో, అధికారంలోకి వచ్చిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను ఏర్పాటుచేసి గ్రామంలో ఉన్న ప్రజలు వ్యర్థమైన చెత్తను వర్మీ కంపోస్ట్ ఎరువులుగా ఉపయోగించి చెత్త సేకరణతో సంపద సృష్టించి నిర్వహించి మన వంట గ్యాస్ లకు అవసరమయ్యే బయోగ్యాస్ ను తయారు చేసి, వాన పాముల పెంపకాలను ద్వారా కూడా చెత్త వలన మనం ఏయే ఉపయోగాలు పొందవచ్చునో తెలియజేసేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టి మళ్ళీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ షెడ్లను పునః ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని ప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామాంజినేయులు. గ్రామ వార్డు మెంబర్ వీరేంద్ర. నాగప్ప. రమణయ్య. బుగ్గన రామాంజినేయులు. సచివాలయం సిబ్బంది శంకర్. నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాంకొండలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం..



తుగ్గలి, సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్):రామకొండలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు చాంద్ బాషా, కురువ పెద్దయ్య, బజారి, తెగదొడ్డి రఫీ, బైలూర్ మాబు,రామకొండ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు చేస్తున్న కార్యక్రమంనకు మంచి స్పందన వస్తుందని టీడీపీ నాయకులు చాంద్ బాష, అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి ని సన్మానించిన యారవ శ్రీను





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పామూరు పట్టణంలోని సిసి రోడ్లకు గాను ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించిన సందర్భంగా శిలాఫలకం ప్రారంభించేందుకు పామూరు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిపాటి, డాక్టర్ ఉగ్ర, యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు వారిని శేష వస్త్రములతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గొట్టిపాటిని సన్మానించిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పామూరు పట్టణంలోని సీసీ రోడ్లకు గాను ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించిన సందర్భంగా



శిలాఫలకం ప్రారంభించేందుకు పామూరు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పట్టణ రెండవ ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు వారి మిత్రులు.

## సిఐ భీమా నాయక్ తో డాక్టర్ ఆకుపాటి మాటామంతి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లు పామూరు పట్టణ అభివృద్ధికి సిసి రోడ్ల నిర్మాణానికి ఐదు కోట్ల నిధులు కేటాయించిన సందర్భంగా శిలాఫలకం స్థానిక నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ పట్టణ 2ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ తో మాటమంతి కొనసాగిస్తున్న సందర్భంలో శుభోదయం ప్రతినిధి క్లిక్ మనిపించిన సరదా సందర్భం. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సిఐ భీమా నాయక్ వాయిస్ వినపడితే చాలు అక్రమార్కులు అక్రమాలు చేయడానికి కూడా వెనకడుగు వేస్తారని అన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "సమాచార హక్కు చట్టం -2005" పై అవగాహన సదస్సు!




శుభోదయం న్యూస్ టంగుటూరు తేదీ: 23-9-24 (సోమవారం) :- టంగుటూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో 'సమాచార హక్కు చట్టం -2005' ప్రాముఖ్యత గురించి, అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ, అధికార యంత్రాంగంలో పారదర్శకత, జాబుదరితనం, అవినీతిని అరికట్టడం ఈ సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం, పరిమిత ద్రవ్య వనరులను సమర్థవంతంగా వినియోగించడం అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం సామాన్యునికి అధికారులకు మధ్య వారిదిగా పని చేయాలన్నారు. ఇందుకోసం సమాచారం సకాలంలో తెలిపేందుకు ప్రభుత్వపరంగా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చట్టం రాజ్యాంగబద్ధంగా కల్పించిన ఒక హక్కని, తద్వారా ఎలాంటి సమాచారాన్ని అయినా పొందవచ్చునని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉద్యాన సహాయకులు, వ్యవసాయ అధికార సిబ్బంది మరియు రైతులు ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది.

## అంతా యారవ..అన్నింటా యారవ..

గొట్టిపాటి, డాక్టర్ ఉగ్ర ల ప్లెక్సీలతో హంగామా సృష్టించిన యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లు పామూరు వచ్చిన సందర్భంగా కనిగిరి ఏఎంసీ చైర్మన్ (కాబోయే) యారవ




శ్రీనివాసులు పట్టణం నలువైపులా గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ ఉగ్ర ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అంతా యారవ అన్నింటా యారవ అన్నట్లు హంగామా సృష్టించారు. ఈ కార్యక్రమానికి టీం యారవ సభ్యులు కృషి చేశారు.

## క్రీడాకారులు అభివృద్ధి నా లక్ష్యం... మాజీ టిడిపి మండలం అధ్యక్షులు ములక నాగేశ్వరరావు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):క్రీడాకారులు అభివృద్ధి లక్ష్యం కు చేయూత అందిస్తానని పి సి పల్లి మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములక నాగేశ్వరరావు చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీ షర్టు క్రీడాకారులకు సోమవారం అందిస్తూ అన్నారు. ఈ పాఠశాలలో ఎంతోమంది చదువుకొని ఉన్నత శిఖరాలకి చేరారని అదేవిధంగా ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని, క్రీడాకార రంగం అభివృద్ధి చెందుటకు సహాయం చేస్తానని ములక నాగేశ్వరరావు చౌదరి విద్యార్థులకు భరోసా కల్పించారు. సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతయ్య మాట్లాడుతూ నాగేశ్వరరావు చౌదరి 20 మంది విద్యార్థులకు 10 వేలు రూపాయలు విలువ కలిగిన టీ షర్టు బహుమతిగా అందించడం జరిగినది.వారిని ఉపాధ్యాయులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి స్కూల్ అభివృద్ధికి, కిడారంగం అభివృద్ధికి, తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి నరేష్ బాబు, ఉపాధ్యాయులు నరసింహ, ఏసుబాబు, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అరికట్టండి - ఆకతాయిల నుండి కాపాడండి!- ఆలకూరపాడు గ్రామస్తుల వేడుకోలు

టంగుటూరు (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఆలకూరపాడు గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి, ఆకతాయిల ఆగడాల నుండి తమను కాపాడాలని కోరుతూ, సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారికి, వినతి పత్రం సమర్పించినట్లు సోమవారం గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ తగు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## జనరంజక పాలనకు వంద రోజులు పూర్తి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో జన రంజక పాలన మొదలై సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.

### ఐదు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన






కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అభివృద్ధికి, సీసీ రోడ్ల నిర్మాణానికి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఐదు కోట్ల నిధులు కేటాయించిన సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా శిలాఫలకం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తయారైందనీ, అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని , అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ప్రకటించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత కూటమిదే అన్నారు. పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా రైతులకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున ఆ యాక్ట్ ను కూటమి ప్రభుత్వ వెంటనే రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు,మెంటా నరసింహారావు, పందిటి హరీష్, పిడుగు శ్రీనివాసులు, వాయునేని రాఘవ, కావేరి రసూల్, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి, షేక్ లునా జబీన్, జగదాభి రవణమ్మ, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పామూరు ఏపీఎంగా జి విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరణ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ఏపీఎం (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్)గా గంటా విద్యా సాగర్ డి ఆర్ డి ఏ వెలుగు కార్యాలయం నందు సోమవారం



బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల గ్రూపు సభ్యులు సకాలంలో రుణాలు చెల్లిస్తూ తిరిగి లోన్లు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రూపు సభ్యులు వివోఏలు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళం అందించిన లూనా జబీన్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి 5000 విరాళం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లకు అందజేసిన టిడిపి పట్టణ మహిళా నాయకురాలు షేక్ లూనాజబీన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు ఉడుత సాయం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సైతం రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు ఆమెను అభినందించారు.

# ఆటో కార్మికులకు ఫైనాన్స్ కంపెనీ వారు చేసుతున్న మోసాలు అరికట్టాలి అని బోండా ఉమా కి వినతిపత్రం అందజేశారు



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సెంట్రల్ నియోజకవర్గ టీ ఎన్ టీ యూ సి ఆటో యూనియన్ డ్రైవర్లు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ని కలిసి విజయవాడ వరదలలో కూరుకుపోయిన ప్రతి ఆటోకి 25 వేల రూపాయల పరిహారం ఇప్పించాలని, ఇప్పడిస్ కంపెనీలు వన్ టైం సెటిల్మెంట్ పేరుతో చేస్తున్న మోసాలను అరికట్టి పూర్తి అరా చేయించాలనీ, సర్వీస్ కంపెనీలలో ఆటోల రిపేర్లు వేగవంతం చేయించాలని కోరుతూ బోండా ఉమ వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ డ్రైవర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన అకస్మాత్తుగా వచ్చిన వరదల కారణంగా విజయవాడ వరద ప్రాంతాల్లో వేలాది ఆటోలు బురద నీటిలో మునిగిపోయాయి అని, 5 రోజుల నుండి 8 రోజులు పాటు ఆటోలు నీళ్లలోనే ఉండి భారీ రిపేర్లకు వచ్చాయి అని,ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పెద్ద మనసుతో ఆటో కార్మికులను ఇన్సూరెన్స్ కంపెనీలు ఆదుకోవాలని పూర్తిస్థాయిలో ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేయాలని కోరారు. కానీ అందుకు భిన్నంగా ఇన్సూరెన్స్ కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. బి6, బి4 వంటి ఆటోలకు కంపెనీల ఎస్టిమేషన్ లక్ష రూపాయల వరకు వేస్తున్నారు అని,కానీ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇవేమీ పట్టించుకోకుండా వన్ టైం సెటిల్ మెంట్ పేరుతో ఆరేడు వేల రూపాయలు మాత్రమే ఇస్తామని, ఇందుకు అంగీకరించకపోతే పైసా కూడా రాదని కార్మికులను బెదిరించి సంతకాలు తీసుకుంటున్నారు అని. పైగా నీళ్ళల్లో ఉన్న ఆటోలను ఫోటోలు తీయ లేదని, రికార్డులు ఫోర్స్ లో లేవనే సాకుతో కొన్ని ఇన్స్యూరెన్స్ కంపెనీలు ఇన్స్యూరెన్స్ చేయుటకు నిరాకరిస్తున్నారు అని. మరోకవైపు 25 రోజులకు పైగా ఆటోలను రిపేర్లు కొరకు కంపెనీలలో ఉంచడమే కాకుండా ఇన్సూరెన్స్ కు వచ్చె అరు ఏడు వేలకు అదనంగా మరో 15 నుండి 40 వేల వరకు కార్మికులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని, ఇన్సూరెన్స్ కంపెనీ ఎస్టిమేషన్ ప్రకారం పూర్తిస్థాయిలో అన్సూరెన్స్ ప్రకారం అందే విధంగా చూడాలని. ఇన్సూరెన్స్ ఉన్న లేకపోయినా వరద ముంపుకు గురైన ప్రతి వారికి ప్రభుత్వం నుండి 25000 కూపాయలు ఆర్థిక సహాయం అందించాలి అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని, సగం రేట్లకు స్పేర్ పార్టు ఇప్పించాలని, జీరో మెకానిక్ చార్జీలు తీసుకోవాలి అని ఆటో యూనియన్ సంఘాలుగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, బోండా ఉమ, కోరుచున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం గరిమెళ్ల చిన్నా దుర్గారావు,దాది శ్రీనివాసరావు,ముని శంకర్, కనకరావు, ఈశ్వర్,పరమేశ్వర ఆటో సంఘం నాయకులు, పరమేశ్వరావు, హనుమంతురావు, దుర్గవలి, కోటయ్య,రవిచంద్ర, కరణం సుబ్రహ్మణ్యం, పాపిశెట్టి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన ఏపిఎం విద్యాసాగర్



ప్రకాశం జిల్లా బ్యూరో,(శుభోదయం న్యూస్):పామూరు మండల వెలుగు కార్యాలయ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన గంటా విద్యాసాగర్ టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల్లో గతంలో పలు అవినీతి ఆరోపణలు వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.

# పింఛన్లు పెంచే ఘనత చంద్రబాబు నాయుడుకే సాధ్యం



సిద్ధవటం, సెప్టెంబర్ 3 ( శుభోదయం న్యూస్ ) : మండల పరిధిలోని తక్కువలు గ్రామపంచాయతీ సచివాలయం నందు సోమవారం మంచి ప్రభుత్వ కార్యక్రమం లో భాగంగా వృద్ధాప్య పింఛన్లు వ్యక్తం మన వెయ్యి రూపాయల పెంచడం ఒక చంద్రబాబునాయుడుకే సాధ్యమని గ్రామంలోని ప్రజలందరూ జేజేలు కొడుతున్నారు ఈ సందర్భంగా పార్లమెంటు కార్యదర్శి నాగమణి రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీతో 16 437 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేయడం జరిగిందన్నారు పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి వికలాంగులకు 6000 రూపాయలకు పెంచిన ఘనత మా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పింఛన్ల లబ్ధిదారులందరూ ధన్యవాదాలు తెలిపారు మండల స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఖాజీ పల్లి ఎస్టీ కాలనీలో ఇంటికి సర్వే చేయగా ప్రజలు అందరు ఆనందంతో ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన చంద్రబాబు నాయుడుకే జై అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి మరువలే ఉన్నారు ఇది మంచి ప్రభుత్వమని అందరూ విజయవాడలో వరద లలో అది రోజులపాటు బస్సులో ఉండి ప్రజలను కర్ణ బిడ్డల్లా చూసుకుంటూ ఉన్న మా చంద్రబాబునాయుడు గారిని ఎప్పటికీ మర్చిపోమని ప్రజలు కొని అడుగుతున్నారు ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిన్నపరెడ్డి, ఓబుల్ రెడ్డి వార్డు మెంబర్ లక్ష్మీదేవి, చిన్నపరెడ్డి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షిణ



తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా తనకల్లు మండలం తెదేపా నాయకులు అరుణాచలంలో గిరి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ కదిరి నియోజవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు వారి సతీమణి యశోదమ్మ గారికి అరుణాచలం పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలతో కదిరి నియోజవర్గ అభివృద్ధి పథంలో నడపాలని రాష్ట్రములో ఉమ్మడి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడవాలని రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఐదు సంవత్సరాలు పరమశివుని ఆశీస్సులు ఉండాలని వారు గిరి ప్రదర్శన చేశారు ఆ పరమశివుని ఆశీస్సులు ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ రజక సాధికార కమిటీ అధ్యక్షులు మీ రాశి వేమ నారాయణ తెలుగు యువత మాజీ అధ్యక్షుడు గౌనోరి గోపి నాధ్ వాల్మీకి అధ్యక్షులు అశోక్ నల్లచెరువు జక్క వెంకటేష్ పూజారి కిష్టన్న తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులి కంటి నరసింహులు ఓఎంసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యం
## వాసన్ జన జాగృతి ఆధ్వర్యంలో నేటి యువతకు అవగాహన



తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం తవళం పంచాయతీ గ్రామంలో వాసన్ సంస్థ వారు అదేవిధంగా మల్లిరెడ్డి పల్లి పంచాయతీ లో జన జాగృతి సంస్థ వారు ఆధ్వర్యంలో రాయలసీమ ఇంచార్జ్ ఉత్తప్ప ఆదేశాల మేరకు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చిరుధాన్యాలు వేయమని రైతులకు ప్రోత్సహించగా వారు వెంటనే స్పందించి సాములు రాగులు సజ్జలు కొర్రలు వేయడం జరిగింది ఇంటికి కావాల్సిన వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు పండించే విధంగా చేయడం అదేవిధంగా జన జాగృతి సంస్థ వారు ముఖ్యంగా న్యాచురల్ ఫార్మింగ్ పై పనిచేయడం పురుగు మందు లేని ప్రకృతి వ్యవసాయం చేయడం రసాయనాలు వద్దు కషాయాలు ముద్దు అని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను అలవాటు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చేసి రైతులను ఆర్థికంగా ఎదిగే విధంగా చేయడం జరిగింది.

# ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి ఎస్సై సాంబయ్య



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లో సోమవారం సాయంత్రం పోస్ట్ ఆఫీస్ కూడలి లో పలు ద్విచక్ర వాహనాలను పట్టణ ఎస్సై తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను విధిగా పాటించాలని, వాహనాలు మీద పరిమితికి మించి ప్రయాణం చేయడం నేరమని, అది ప్రమాదాలకు దారితీస్తుందని. అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేసేవారికి ఫైన్లు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎడ్వర్డ్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 70కోట్లతో విద్యుత్ పనులు
## రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి రవికుమార్.



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజక వర్గ పరిధిలో 70 కోట్ల రూపాయలతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి రవికుమార్ అన్నారు.సోమవారం ఉదయం కనిగిరి నియోజకవర్గం, కనిగిరి మండలం, అర్బన్ కాలనీ లో 3కోట్లరూపాయలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తో కలసి ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, కనిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగం ముఖ్యంగ బోర్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఆర్డిఎస్ స్కీమ్ కింద 70 కోట్ల రూపాయలతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.ఇటీవల విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించిన సందర్భంగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి అందజేశారు.అనంతరం 6 మంది షిఫ్ట్ ఆపరేటర్లకు మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందచేసారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫుర్,ఎంపిపి డి.ప్రకాశం,విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ, ఆర్డీఓ జాన్ ఇర్విన్,విద్యుత్ శాఖఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరులోని అభ్యుదయ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి.... విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు.



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారిని, ఈ సాయంత్రం కలుసుకొని... 53,443 రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారిని అభినందించారు. స్కూల్ యాజమాన్యం తరఫున ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించి, బొకే అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం టి.కలగారెడ్డి, మలిశెట్టి ఏసుబాబు, అద్దంకి వెంకట అజయ్ కుమార్, వి.వెంకటేశ్వర్లు, డి.సోమా నాయుడు, టిడిపి నాయకులు చుండూరి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేవి రాడార్ స్టేషన్ కి వ్యతిరేకంగా - దామగుండం అడవిని కాపాడటానికి మద్దతుగా దాదాపూర్ యువకులు



దోమ, (శుభోదయం న్యూస్ ): వికారాబాద్ జిల్లాలోని దామగుండం అడవుల్లో తూర్పు నౌకదళ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్న ఏర్పాట్లును వెంటనే ఉపసంహరించుకోవాలని , రాడార్ స్టేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ రోజు దోమ మండల్ దాదాపూర్ గ్రామ యువకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ భారత జాతీయ అటవీ విధానం దేశంలోని భౌగోళికంగా విస్తీర్ణంలో కనీసం 33 శాతం అటవీ ప్రాంతం చెట్లతో నిండి ఉండాలని నిర్దేశిస్తుంది.ఇది వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు అవసరం.తద్వారా భూగోళంపై ఉన్న అన్ని రకాల జీవ జాలం, మనుషులు,జంతువులు,మరియు మొక్కలు మనగలుగుతాయి. ఒకప్పుడు ఎంతో అటవీ ప్రాంతమున్న మన దేశంలో క్రమేణా అడవులు క్షీణిస్తూ వస్తున్నాయి .అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత అటవీ విస్తీర్ణం దాదాపు 24 శాతం ఉంది.జాతీయ అటవీ విధానం ప్రకారం దీనిని 33 శాతానికి పెంచాలంటే ఇంకా 9 శాతం అటవీ ప్రాంతం/పచ్చదనాన్ని పెంచాలి. ప్రకారం చూస్తే దామగుండం అడవిని నేవి రాడార్ స్టేషన్ కి కేటాయిస్తే 24 శాతం ఉన్న రాష్ట్ర అటవీ యొక్క శాతం ఇంకా తగ్గుతుంది కాబట్టి నేవి రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో పునరలోచించాల్సిన అవసరం ఉంది . కావున ప్రకృతి సహకారంతో సహజసిద్ధంగా పెరిగిన దామగుండం అడవిలోని 12 లక్షల పైచిలుకు చెట్లను కొత్త కొత్త ప్రోజెక్టుల పేరుతో నాశనం చెయ్యడానికి పూనుకోవడం ఎంత వరకు సమంజసం. ఈ భూమి మీద జీవరాశులు మనుగడ సాగించాలంటే అడవులు ఉండాలి ,అడవులు లేని సహారా లాంటి ఏడారులలో మనిషి మనుగడ చాలా కష్టం అనే ఉదాహరణ మన కళ్ళముందే పెట్టుకొని ఉన్న అడవులను తొలగించడం చాలా విడ్డురాం . పర్యావరణానికి హాని కలిగించడం వల్ల ఏర్పడిన అనర్దాలు చూస్తూనే ఉన్నాం,ఈ మధ్య కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో జరిగిన ప్రకృతి విలయతాండవాన్ని మన కళ్లతో చూసిన కూడా ఇంకా ప్రభుత్వ పాలకులు పచ్చని అడవులను ప్రాజెక్టుల పేరుతో తొలగించడం సరికాదు.కాబట్టి గ్లోబల్ వార్మింగ్ కి దారి తీసే అడవుల నిర్మూలాను వెంటనే విరమించుకొని వికారాబాద్ జిల్లా పుదూర్ మండల్ దామగుండం అడవిని రక్షించాలని,మరియు ఈ అటవీని నిర్మూలించడం వల్ల ఈ ప్రాంతంలోని రైతు కుటుంబాలకు, మరియు జంతు జాలనికి ఎంతో నష్టం వాటిల్లడంతో పాటు , భారతదేశంలో ఐదవ అతిపెద్ద మహానగరం మరియు తెలంగాణ రాష్ట్ర రాజధానికి కేవలం 80 %ఎ౯% దూరంలో ఉన్న హైదరాబాద్ పట్టణానికి ఆక్సిజన్ సిలిండర్ లాగా పనిచేస్తున్న దామగుండం అడవిని నిర్మూలించడం వల్ల అక్కడి మనుషులకు ఎంతో నష్టం జరుగుతుందని, కాబట్టి ప్రభుత్వం వెంటను ఈ చర్యను విరమించుకోవాలని లేని పక్షంలో ప్రతి గ్రామం నుండి ఉద్యమం ఉదృతం అవుతుంది అని పేర్కొన్నారు. అలాగే రాజకీయ పార్టీలను పక్కకు పెట్టి ప్రతి గ్రామంలోని పెద్దలు,యువకులు,పిల్లలు దామగుండం అడవిని కాపాడటానికి మద్దతు తెలుపుతూ కదం తొక్కలని పిలుపునిచ్చారు . ఈ నిరసన కార్యక్రమంలో దాదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ . కృష్ణ, మరియు గురుచరణ్ గౌడ్ , సిద్ధి ఈశ్వర్ , బాపురం ఆంజనేయులు, కావాలి వెంకటయ్య, పొలమోని శ్రీనివాస్, డబ్బు చెన్నయ్య, వెంగల్ రావు , బోయిని చెన్నయ్య, మంగలి శివ, అబ్బు, చాకలి నరేష్, బోయిని యశ్వంత్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎల్ ఏం మోహిన్ ఫాషా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

మోత్కూర్ ఏడిఈ...

విద్యుత్ ఉద్యోగుల సంఘాల యాదాద్రి జిల్లా డివిజన్ నాయకులు




అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం ధర్మారం జూనియర్ లైన్ మెన్ మోహిన్ ఫాషా తొమ్మిది నెలల క్రితం ఉద్యోగ రీత్యా భువనగిరి విద్యుత్ డివిజన్ కార్యాలయం లో పనులు ముగించుకొని ద్విచక్ర వాహనం పై తిరిగి వస్తుండగా చాడ, ఆత్మకూర్ గ్రామాల మధ్యలో అదుపు తప్పి కింద పడి కోమాలోకి వెళ్లి నాడు దాదాపు డెబ్బై లక్షల రూపాయలు ఖర్చు పెట్టినారు అక్కడి నుండి కొంచం కోలుకుంటున్నాడు అని పిజ్యోతర్పి చేయుటకు నెలకు యాభై వేల జీతం తో ఒక ప్రైవేట్ డాక్టర్ ను నియమించుకొని తన స్వగ్రామం అడ్డగూడూర్ మండలం చిర్రగూడూర్ లో నిరుపేద తల్లి తండ్రులు అప్పులు చేసి చికిత్స చేయిస్తున్నారు, ఎలాగైనా తమ కొడుకును కాపాడుకోవాలి ఎన్నో ప్రయత్నాలు చేశారు కానీ చివరగా 22 తారీకు నిన్న ఆదివారం రోజున మోహిన్ ఫాషా మృతి చెందినాడు, అతని మృతిని చూసి కన్నా వారు తమ ఒక్కగాను ఒక్క చెల్లి కన్నీటి పర్యావంతం అయినారు పేదరికం లో ఉన్న మా బిడ్డ కష్ట పడి చదువుకొని విద్యుత్ శాఖ లో ప్రభుత్వం కొలువు వచ్చింది ఇక మా కష్టాలు తిరుతాయి అని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేసినారు మోత్కుర్ అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ బాలు నాయక్ అడ్డగూడూర్ ఏఈ లు సందర్శించి పార్థివ్వా దేహాని పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రభుత్వం తరుపున కర్మ కాండ ల ఖర్చు ల నిమిత్తం ఇవ్వవలసి ఇరువై వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు మోహిన్ ఫాషా పార్థివా దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగ సంఘం డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య, సబ్ డివిజన్ లీడర్ మాలోతు వెంకన్న 1104 యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి ప్రధాన కార్యదర్శి అమరనాథ్ డివిజన్ అధ్యక్షులు ఎస్కె షకీల్,నాయకులు సత్యనారాయణ, బాబు మోత్కూర్ నాయకులు కాటం శ్రీనుతుప్పతి కృష్ణ మూర్తి మహేష్ మరియు బి సి సంఘం జిల్లా అధ్యక్షులు ధరణి కోట నరేష్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ , పులకరం శేఖర్, పురుగుల శ్రీను, శోభన్ బాబు విద్యుత్ సంఘం నాయకులు మోహిన్ ఫాషా మృత దేహానికి నివాళులు అర్పించినారు.

## జీవో 25 నిబంధనలను వెంటనే మార్చాలి అశాస్త్రీమైన ప్రక్రియను నిలుపుదల చేయాలి ....

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య..




అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున నిర్వహించిన ఉపాధ్యాయ సంఘం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య మాట్లాడుతూ జివో నెంబర్ 25 ను వెంటనే రద్దు చేయాలని అన్నారు.తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి బోధన సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వందే దీనికి విరుద్ధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి పదిమంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు 11 నుంచి 60 మందికి ఇద్దరు విద్యార్థులు కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమై విషయం అని తెలిపారు.ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అడ్డగూడురు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిటిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. హన్మంతు అడ్డగూడురు మండల బాధ్యులు ఉప్పు నరేందర్ ఎస్. నిరంజన్ నరేష్ మరియు షబానా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకునికి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



రామగుండం: సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్ )స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మన్నెగూడ మహెూనియా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న పులిజాల శంకర్ కు వైద్య ఖర్చుల కొరకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన నిరుపేద పులిజాల శంకర్ వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యం చెందగా, మెరుగైన వైద్య చికిత్స కోసం రంగారెడ్డి జిల్లా, మన్నెగూడలోని మహెూనియా ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు, ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని నల్గొండ జిల్లా ఎన్సీపీ నాయకులు ఇడెం అరుణ్ కుమార్ తెలుసుకొని ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ చేతుల మీదుగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " పులిజాల శంకర్ ప్రమాదం జరిగి అనారోగ్యం పాలయ్యాడని, వైద్య చికిత్సకు డబ్బులకు ఇబ్బందులు పడుతున్నాడని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, ఎన్సీపీ నాయకులు ఇడెం అరుణ్ కుమార్, చెన్నూరి నాగరాజు, ప్రవీణ్ కుమార్, రవితేజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ సీఎంఓ, శ్రీ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ గారికి ఘన సన్మానం



రామగుండం:(శుభోదయం న్యూస్ ):గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ లో సింగరేణి ముద్దుబిడ్డ,సింగరేణి కార్మిక కుటుంబాలకు ఆత్మీయ బంధువు, సింగరేణి ఏరియా హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సింగరేణి అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా



సామాజిక తెలంగాణ సీనియర్ పాత్రికేయులుకనుకుంట్ల రమేష్,శుభోదయం పాత్రికేయులు పురమాల తిరుపతి, మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ శ్రీ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ గారు మరిన్ని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పాటుపడే ప్రజా నాయకుడు

మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు

కోరుకంటి చందర్ ఘనంగా జన్మదిన వేడుకలు




రామగుండం:(శుభోదయం న్యూస్ ): బిఆర్ఎస్ పార్టీ గంగానగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మపరివార్ నిస్సహాయ పిల్లల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని పోచమ్మ దేవాలయం దగ్గర పారిశ్రామిక ప్రాంతంలోని నిస్సహాయ అనాధలకు అన్నదానం చేసి కేక్ కట్ చెయ్యటం జరిగింది, మరియు




స్థానిక గాంధీ నగర్ లోని %వీణఎబొ% అనాధ పిల్లల ఆశ్రమం లోని పిల్లలకు పండ్లు పంపిణి చేసి కేక్ కట్ చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమం పట్టణ కమిటీ అధ్యక్షులు అచ్చే వేణు అధ్యక్షతన జరగగా ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు తోకల రమేష్, పొలాడి శ్రీనివాస్ రావు, యాసర్ల రాజుకుమార్, పంజా అశోక్, సట్టు శ్రీనివాస్, దూట శేషగిరి, నూతి రాజకుమార్, ఓజ్జా కొమురయ్య,సకినాల ప్రతాప్ తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యాదవ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఆవుల రాజేష్ యాదవ్

ఘనంగా సన్మానించిన హైందవ

విద్యాసంస్థల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్




గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ):ఖైరతాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించిన,యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన యాదవ రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారం నకు అల్లాడి శరత్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైందవి విద్యాసంస్థల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ హాజరైనారు వారి చేతుల మీదుగా యాదవ ఉపాధ్యాయ అధ్యాపక సంక్షేమ కోసం పాటుపడిన గురువులను సన్మానించడం జరిగింది. దానిలో భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఆవుల రాజేష్ యాదవ్ ను గడ్డం శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై గత 15 సంవత్సరాల నుండి పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ, యాదవ కుల బాంధవులను ఒక తాటిపైకి తీసుకురావడానికి తనదైన శైలిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తనదైన పాత్ర పోషించాని రాజేష్ యాదవ్ తెలిపారు రాష్ట్రస్థాయి యాదవ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నందుకు స్నేహితులు యాదవ కుటుంబ సభ్యులు వివిధ జిల్లాల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో యాదవ సేవా సంఘం సభ్యులు బాబురావు, సుమలత, శ్రీకాంత్, సునీత, మేకల లలిత యాదవ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభ లను జయప్రదం చేయండి

బిబివై.యాకయ్య.జిల్లా కార్యదర్శి



గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ):) సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభల నవంబర్ నెలలో సిపిఎం ఎన్టీపీసీ - రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మూడవ మహాసభల నిర్వహిస్తున్నాం. ఈ మహాసభల సందర్భంగా రేపు సాయంత్రం నాలుగు గంటలకు %చీఖాజ% లోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో, ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద నిర్వహించడం జరుగుతుంది.దీనికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ భూపాల్ గారు హాజరవుతున్నారు.కావున ఈ ఆహ్వాన సంఘం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, శాఖా కార్యదర్శులు,పార్టీ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద మొత్తంలో జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం.

## సమయపాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలి

రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్23, (శుభోదయం న్యూస్):ఓపిక , సంయమనం పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైద్యులకు సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సొసైటి సభ్యుడైన మేయర్ అనిల్ కుమార్ సోమవారం గోదావరి ఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం , పని వేళల్లో



అందుబాటులో ఉండకపోవడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. మూడు రోజుల ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎనిమిది విభాగాలకు సంబంధించి కేవల%శీ% మూడు విభాగాల అధిపతులు మాత్రమే సమావేశానికి హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాల అధిపతులు గైర్హాజరీ కావడం , కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందించడానికి ఎవరూ ముందుకు రాక పోవడంతో పని భారంతో ఇబ్బంది పడుతున్నామని సహాయక , సహచర ప్రొఫెసర్లు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి రోగులు , వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి మరింత మెరుగైన సేవలందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతానని మేయర్ అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ టి పి దయాళ్ సింగ్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు ఎ . అశోక్ , ఆర్ . అరుణ, మరియా శిరోమణి , ఆర్ ఏం ఓ లు రేణుక , చంద్ర శేఖర్ , అశోక్ కుమార్ , అప్పారావు తో పాటు పలువురు సహాయక , సహచర ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ - 2024 కార్యక్రమం నిర్వహించిన నగరపాలక సంస్థ




రామగుండం: సెప్టెంబర్23,(శుభోదయం న్యూస్):స్వచ్ఛతా హీ సేవా %-% 2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్




పోలీస్ అధికారులు , సిబ్బంది కలసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్ , ఎ ఎస్ ఐ మల్లేశం తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది , నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తో పాటు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన..



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు సోమవారం పర్యటించారు. లింగాయపాలెం గ్రామస్థులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు .రాజధాని భూసమీకరణ, రైతు కూలీల జీవన ప్రమాణాలతో పాటు వారి స్థితిగతులపై చర్చించారు. అనంతరం వీఐటీ యూనివర్సిటీలో యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులతో పాటు సీఆర్డీఏ అదనపు కమిషనర్ కూడా పాల్గొన్నారు.

శుభోదయం



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



రామగుండం: సెప్టెంబర్23, (శుభోదయం న్యూస్): స్థానిక ఫైవ్ ఇంక్లైన్ లో ఐఎన్టియుసి నాయకులు జనగామ శ్రీనివాస్, ఓరగంటి కృష్ణ, ఆధ్వర్యంలో ఫైవ్ ఇంక్లైన్ కాంట్రాక్ట్ కార్మికుల బోనస్ 5000 రూపాయలు ఇచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు బాట్టి విక్రమార్క మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి



పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దిటి బాలరాజు, హాజరై వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ సమయంలో చెమటను రక్తంగా మార్చి తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం చేసిన కాంట్రాక్ట్ కార్మికుల గురించి గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి కాంట్రాక్ట్ కార్మిక వైపు చూడలే కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, మరియు బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, చొరవతో సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ ఇప్పించిన శుభ సందర్భంగా వారికి కార్మికుల పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మోహిత్ సన్నీ, ఉల్లంగుల రమేష్, చిగురు సాయి, తుమ్మల చంద్రశేఖర్ గౌడ్, ఎండి అజీమ్, అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన టీబీజీకేఎస్ పిట్ కమిటీ బొగ్గుల సాయి



రామగుండం: (శుభోదయం న్యూస్ ):టీబీజీకేస్ పిట్ కమిటీ బొగ్గుల సాయి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ గత సంవత్సరం సాధించిన లాభాల వాటాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బోగస్ లాభాల వాటా



ప్రకటనకు నిరసనగా 1%డ3అఅఎశ్రీఅఅవ%గనిలో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో టీబీజీకే నాయకులు కార్యకర్తలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న నామాల పవన్ కుమార్ సామాజిక కార్యక్రమం లో పాల్గొనడం లో ముందంజ



రేగొండ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రానికి చెందిన నామాల పవన్ కుమార్ 11వ సారి రక్త దానం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న పవన్ కుమార్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ప్రతిసారి తన వంతు సామాజిక సహాయం గాముందుకు వస్తుంటాడు. ఈ క్రమంగా తన మిత్రుడు రాజు నాయక్ సూచన మేరకు కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న మహిళ కు తన మిత్రుడు ఆకాష్ తో కలిసి రక్తదానం చేశారు. మరియు ఇతర సేవా కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనే పవన్ కుమార్ ప్రతి ఒక్కరూ అవసరాన్ని బట్టి రక్త దాన కార్యక్రమం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవన్ చేసే సామాజిక కార్యక్రమాలకు బంధుమిత్రుల నుండి అభినదానాలు వెల్లువెత్తుతున్నాయి.

## బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసిన



రేగొండ మండలం (శుభోదయం న్యూస్ ):యూత్ వైస్ ప్రెసిడెంట్ గండ్ర రమణా రెడ్డి గారి ముఖ్య అనుచరుడు దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బొజ్జం ప్రవీణ్ గారు సోమవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బొజ్జం ప్రవీణ్ గారు మాట్లాడుతూ2023 ఎన్నికల ఫలితాల తర్వాత భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ మార్పులు తీవ్రంగా బాధిస్తున్నాయని తెలిపారు. గుండెల నిండా గండ్ర వెంకటరమణారెడ్డి గారి మీద అభిమానంతో 10 ఏళ్లు సైనికుడిగా పనిచేయడం జరిగింది. కానీ 2023 ఓటమి తర్వాత మా మీద మనుగడ కరువైంది. కష్ట నష్టాల సమయంలో నేను ఈ నిర్ణయం తీసుకోవడం బాధగా ఉన్నా తీసుకోలేక తప్పడం లేదు. నా బాధను ఆవేదన ను అర్థం చేసుకుంటారని భావిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నాను. నాకు సహకరించిన గండ్ర గౌతమ్ అన్న గారికి, రేగొండ మాజీ వైస్ ఎంపీపీ కుందూరు ఉమ రాణి - విద్యాసాగర్ రెడ్డి గార్లకు నా ప్రత్యేక ధన్యవాదాలు.

## జాతీయస్థాయి ఇన్స్పైర్ పోటీలో ప్రతిభ కనబరిచిన దాదాపూర్ విద్యార్థి.....



దోమ, (శుభోదయం న్యూస్ ): ప్రశంసించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి ఇన్స్పైర్ మనాక్ విజ్ఞాన ప్రదర్శనలో జిల్లా పరిషత్ దాదాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి యశ్వంత్ గౌడ్ పాల్గొన్నారు ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. అందుకుగాను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థిని, గైడ్ టీచర్ శాంత్ కుమార్ లను ప్రశంసించారు.జిల్లా విద్యా అధికారిని రేణుకా దేవి గారు , జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బూత్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పటాన్చెరు: (శుభోదయం న్యూస్):పటాన్చెరువు నియోజకవర్గం జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డిఅధ్యక్షతన గ్రామం రామ్ కాజిపల్లి లొ బూత్ 60 వ మరియు గడ్డపోతారం బూత్ నంబర్ 54 వ భూత్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు కొండరాజు అగ్రహారం వెంకటేష్ బూత్ లొ సభ్యత్వ నమోదు కార్యక్రమం సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి నేతృత్వంలొ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నర్సింగరావు జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా మరియు జిల్లా నాయకులు లక్ష్మణరావు రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి దోమడుగు రమేష్ అశోక్ కుమార్ మరియు మండల ప్రధాన కార్యదర్శులు రాజు వెంకటేష్ మండల



ఉపాధ్యక్షులు సతీష్ కృష్ణ బిసి మోర్చా అధ్యక్షులు శంకర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ మహేష్ యాదవ్ నాయకులు ఆకుల రాము భాను ప్రసాద్ ఆంజనేయులు పలనాటి శ్రీనివాస్ రమణ సింగ్ బయాన మహేష్ యాదవ్ మాణిక్యం భవాని సింగ్ గడ్డపోతారం రామ్ కాజి పల్లి గ్రామ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయండి ఎమ్మెల్యే జిఎంఆర్ కి వినతిపత్రాన్ని అందజేసిన గుమ్మడిదల నాయకులు



పటాన్చెరు : (శుభోదయం న్యూస్):డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని కోరుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ కు గుమ్మడిదల మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలపివేయాలని కోరుతూ సోమవారం గుమ్మడిదల మండల నాయకులు స్థానిక శాసనసభ్యులు గుడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం కారణంగా పూర్తిగా కలుషితంగా మారుతుందని అన్నారు. తద్వారా రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పాలకవర్గం స్పందించి డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, బుచ్చ గారి చంద్రారెడ్డి,అమ్మగారి రవీందర్ రెడ్డి, నల్తూరి యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ప్రముఖుల సమావేశం



బీసీ లకి అన్ని రంగాలలో అన్యాయమే..,రిజర్వేషన్స్ ధ్యేయంగా ముందుకు సాగుదాం: ఎంపీ రవిచంద్ర

హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): దేశ జనాభాలో సగానికి భాగానికిపైగా ఉన్న మనకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని బీసీ ప్రముఖులు ఆవేదన వ్యక్తంచేశారు.విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో మన న్యాయమైన వాటా,హక్కుల సాధనకు మరింత ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.బీసీల సంక్షేమం, సముద్ధరణ,ఆ యా రంగాలలో రిజర్వేషన్స్ అమలు తదితర అంశాలపై అధ్యయనానికి పలు రాష్ట్రాలలో పర్యటించాలని నిర్ణయించిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధ్యక్షులు కే.చంద్రశేఖరరావు మార్గనిర్దేశనం,వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సూచన మేరకు ఆ పార్టీకి చెందిన అందుబాటులో ఉన్న బీసీ నాయకులు సమావేశమయ్యారు.సికింద్రాబాద్ ప్యారడైజ్ లోని జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య నివాసంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన సమావేశంలో శాసనమండలిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ తదితర ప్రముఖులు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వాన జరిగిన మహోద్యమంలో బీసీలు అగ్రభాగాన నిలిచిన విషయాలను గుర్తు చేసుకున్నారు. న్యాయమైన,ధర్మమైన మన హక్కుల్ని,వాటాను దక్కించుకునేందుకు తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో "మేమెంతో మాకంతా","మా వాటా మాకే"అనే నినాదాలతో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని నిర్ణయించారు.రాష్ట్ర మంత్రిమండలిలో కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశమివ్వడం, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయాన మన హక్కుల కోసం పోరుబాట పట్టడం ఇది సరైన సమయమని అభిప్రాయపడ్డారు.చట్టసభలలో 33%, స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు గంగాధర్ గౌడ్,బూడిద భిక్షమయ్య గౌడ్, డాక్టర్ చెరుకు సుధాకర్,నోముల భగత్,చిరుమళ్ల రాకేష్, ఆంజనేయులు గౌడ్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఉపేంద్రాచారి, కిశోర్ గౌడ్,శుభప్రద పటేల్,బాలరాజ్ యాదవ్, ఆలకుంట హరి తదితరులు హాజరయ్యారు.అనంతరం ప్యారడైజ్ హోటల్ లో ఎంపీ రవిచంద్ర బీసీ ప్రముఖులకు ఆత్మీయ విందునిచ్చారు.




## రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్





పటాన్చెరు : (శుభోదయం న్యూస్): మాదారం గ్రామంలో గత కొన్ని రోజుల నుండి వర్షాల కారణంగా గుంతల మయంగా మారిన ఆర్ అండ్ బి రోడ్డును ఆర్ ఎం బి ఏ ఈ మరియు మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ పరిశీలించి తక్షణమే సురేందర్ గౌడ్ సహకారంతో రోడ్డు మరవతులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ మరియు %దీ = ూ% పార్టీ అధ్యక్షులు గణేష్, నరసింహా గౌడ్, రామకృష్ణ గౌడ్, అరేందర్ గౌడ్, వీరేష్ గౌడ్, పాండు ముదిరాజ్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## హైడ్రా పేదలపై కొరడా పెద్దలపై చర్యలు విత్ డ్రా నా



పటాన్చెరు : (శుభోదయం న్యూస్):సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోనీ విలేకరుల సమావేశంలో దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టాలు ప్రథమంగా వర్తించేది సామాన్య ప్రజానికానికే హైడ్రాపేరుతో చెరువులు కుంటలు రక్షించాలని చేస్తున్న ప్రయత్నం ప్రజలకోసమా? లేక సొంతపేరుకోసమా?వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న బడా లీడర్, నేటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేస్తున్న ఎమ్మెల్యేలు ఎంపీలు పలువురు నాయకులు అక్రమంగా కుంటలు చెర్లు, ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి భవనాలు నిర్మించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న వీరిపై చర్యలేవి, వీరి ఆస్తులపైన అల్ట్రా కూల్చివేతలు జరగడం లేదు, పెద్దలకు ముందస్తు నోటీసులు ఇచ్చి వారి ఆస్తులు కాపాడడం కోసమా, వారికి చట్టబద్ధంగా సహాయాన్ని అందించి అక్రమార్కులను కాపాడడం కోసమా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది,ప్రజలకొసమైతే ఇప్పటివరకు కూలగొట్టిన ఇళ్ళకు సంబంధించి ఎంతమంది అధికారులపైన కేసులు పెట్టారు ఎంతమంది బిల్డర్లను జైలుకు పంపారు.ఇప్పటివరకు కూలగొట్టిన ఇళ్ల నుండి వసూలు చేసిన పన్నులు రిజిస్ట్రేషన్ చార్జీలు ఇంటిపర్మిషన్ కు వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చారా?అంతిమంగా నష్టపోతుంది ఒక దళిత సామాన్య కుటుంబాలు మాత్రమే అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హైడ్రా ద్వారా ఇల్లు కోల్పోయిన వ్యక్తులకు తక్షణమే ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వాన్ని కోరిన దళితరత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ప్రభుత్వం తక్షణమే అక్రమంగా విక్రయాలు జరిపి కొనుగోలు జరిపి కుంటలచెరువుల లో నిర్మించిన ఎమ్మెల్యేలు ఎంపీలు బడా బాబులు రాజ్యమేలుతున్న రాజకీయ నాయకు నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణాలకు సహకరించిన ప్రభుత్వ అధికారుల పైన కూడా వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న అన్నారు.

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసిన జనసేన, టిడిపి నాయకులు



కనిగిరిఆశించార్జ్,(శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనుటకు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను టిడిపి నాయకులు జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు టిడిపి నాయకులు అచ్చాలా రవి, జనసేన నాయకుడు కోటం శెట్టి మధు నాయుడు పాల్గొన్నారు.

## సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అభినందన



ఒంగోలు, (శుభోదయం న్యూస్): సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు అన్నారు. సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఉత్తమ సేవా పురస్కార కార్యక్రమాల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఐటీసీ కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ నేతృత్వంలో స్థాపించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడే వారికి, ఏ ఆసరాలేని ఎంతోమంది నిరుపేదలకు ఆర్థికంగా సాయం చేయటం గొప్ప సేవా కార్యక్రమం అని పేర్కొన్నారు.ఆరు సంవత్సరాలుగా నిర్విరామంగా పేదల సేవలో తరిస్తున్న సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ కు ప్రభుత్వపరంగా కూడా సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ తో పాటు మరెన్నో సేవా సంస్థలుఒంగోలులో పేదలకు సాయం చేయటంఅభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి ట్రస్టు సలహాదారులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ,మున్సిపల్ మాజీ జడ్పీ ఛైర్మన్ నూకసాని బాలాజీ,కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన, ఎన్నారై మిండి శ్రీనివాసరావు,ఐటీసీ సీనియర్ మేనేజర్ గోబాల్ కన్నన్, అన్నదాత కామేశ్వరరావు (ప్రాసమణి ) ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ చాపల వంశీకృష్ణ, మహిళా అభ్యుదయ సమితి అధ్యక్షురాలు టి అరుణ,మాజీ మహిళా కమిషన్ నెంబర్ టి రమాదేవి, రిటైర్డ్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాటిబండ్ల వీరాంజనేయులు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారేళ్ల సుబ్బారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు బాబు, ప్రజా గాయకులు నూక తోటి శరత్ బాబు కార్పొరేటర్ మలగా రమేష్ సూర్యశ్రీ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష ఛైర్మన్ షెహనాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలు సేవా సంస్థలైన సరోజ ఫౌండేషన్ కాకతీయ సేవా సమితి శివమ్ ఫౌండేషన్ బొమ్మరిల్లు ఉమా మనోవికాస కేంద్రం సారా ఫౌండేషన్ తదితర సంస్థలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందజేశారు.

## దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు ను జయప్రదం చేద్దాం. సదస్సుకు హాజరుకావాలని కార్పొరేటర్ కు ఆహ్వాన పత్రిక



ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ (శుభోదయం న్యూస్): దళిత జర్నలిస్టుల సమస్యలపై ఈనెల 27 రవీంద్ర భారతిలో, దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందాని, ఫోరం హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరవుతానని ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గౌరవ అధ్యక్షులు బాబురావు, కార్యవర్గ సభ్యులు రాయుడు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమానులు ఉన్నారని. ఏం జరిగినా తమకు తెలుస్తుందని చెప్పారు తప్పకుండా అన్నీ బయటకు వస్తాయని , అన్నీ బయట పెడతామని కేటీఆర్ హెచ్చరించారు.

### రేవంత్ రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలి..

ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తాం..

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే వద్దకు మంత్రి పొంగులేటి తనతో కలిసి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

## బెంగాల్ వరదలపై ప్రధానికి దీదీ రెండో లేఖ



కోల్‌కతా: తమ రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి రెండో లేఖ రాశారు. రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతి లేకుండా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో అనేక జిల్లాలు నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ.. డీవీసీ రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతి దశలోనూ రాష్ట్ర అధికారులకు తగిన సమాచారం ఇచ్చామని వివరణ ఇచ్చారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ..."డీవీసీ డ్యామ్‌ల నుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి, సహకారంతో జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సంప్రదించాల్సి ఉంటుంది. అయితే.. అలా జరగలేదు. అన్ని కీలక నిర్ణయాలను కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జలశక్తి మంత్రిత్వశాఖ, కేంద్రం ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారు" అని ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజర్వాయర్ల నుంచి నీటిని తొమ్మిది గంటల పాటు ఏకధాటిగా విడుదల చేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపట్లో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కాదన్నారు.

## ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాం..



**అమరావతి,:** కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన చాలా బాగుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో మాట్లాడుతూ.. ప్రజలు ఏం కోరుకున్నారో అలాంటి పాలన అందించగలిగామన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు తోడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నడుస్తుందన్నారు. తెనాలిలో 100 రోజుల్లో గంజాయిని అరికట్టగలిగామన్నారు. ఇప్పటికే 80శాతం గంజాయిని నిర్మూలించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం, త్వరలోనే వాట్సాప్ నెంబర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

### 'ఇప్పటికీ అర్థం కాలేదంటే..' హెజ్‌బొల్లాకు నెతన్యాహు హెచ్చరిక!



ఇంటర్నెట్ డెస్క్: ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని విధంగా దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థం చేసుకోకపోతే.. త్వరలోనే అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధవిమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈక్రమంలో ఏకంగా 16 మంది అగ్రశేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య ఆదివారం కూడా భీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా.. 3వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

### సీఎల్పీ భేటీ.. హాజరైన అరెకపూడి గాంధీ, దానం, ప్రకాశ్‌గౌడ్, కడియం




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష(సీఎల్పీ) సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగింది. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించనున్నారు. రాష్ట్ర రాజకీయాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించినప్పుడు సీఎల్పీ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్‌లో చేరిన పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, కడియం శ్రీహరి తదితరులు హాజరయ్యారు.

# గణపతి బప్పా ఏందయా.!



గణపతి బప్పా వచ్చాడు పోయాడు. అందరికీ సందడి, సందడి. కొందరికేమో వ్యాపారం, ఇంకొందరికి రాజకీయం. ఏమైతేనేం అందరి కోర్కెలూ తీర్చిపోయాడని చాలామంది అనుకుంటున్నారు. ఆ కోర్కెలు ఏమిటన్నవి ఎవరికి వాళ్ళకు తెలుసు. సర్వ మతాల మధ్య సఖ్యత కోసం లోకమాన్యుడు మొదలు పెట్టిన ఈ గణపతి ఉత్సవాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రారంభించారు. తరువాత అవి వివిధ రకాలుగా మారిపోయి ప్రస్తుత రూపాన్ని సంతరించుకున్నాయని కొందరంటే ఈ విధంగా అఘోరించాయని ఇంకొందరనొచ్చు. పదాలు వేరే కాని అర్థం ఒకటేనని గమనించాలి మనం. రాజకీయాల్లోలా కాకుండా జమిలిగా చేసే ఈ ఉత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారు. ఒక తలపై రూమి టోపి, ఒక తలపై గాంధి టోపి, క్యా భాయ్ అని అంటాడొకడు, ఏమోయని అంటాడొకడు అని సినారె ఎప్పుడో రాశారు. మతాలు, భాషలు వేరైనా మనమంతా భాయీ భాయీ అన్నాడు. ఈ భాయిల మధ్య చిచ్చు పెట్టేవారు కొందరైతే అన్న రామారావు లాంటి వాళ్ళు ఇంకా కొంతమంది అభ్యుదయవాదులు వారి మధ్య స్నేహాన్ని పెంచారు. విమోచన దినమా, స్వాతంత్ర్యదినమా అని పోట్లాడుకునే సమయంలోనే ఈ వినాయకచవితి వస్తుంటుంది. వినాయక నిమజ్జనానికి ఎవరికిష్టమైన పేరు వాళ్ళు పెట్టలేదని ఒక్కోసారి ఆనందపడుతుంటారు కొందరు. లేదంటే పాపాలను విమోచన చేస్తాడని కొందరు, లేదూ పాపాత్ముల నుండి స్వేచ్ఛ తెస్తాడని కొందరు ఇలా ఎవరికి అవసరమైనది వాళ్ళు చెప్పొచ్చు. అసలు నల్లగొండ నుండి బయలుదేరిన అరుణవీరుల వల్ల తెలంగాణ విముక్తి పొందిందని, అదే పోరాట స్ఫూర్తిని కలిగించిన అంశమని ఈ ఇద్దరూ చెప్పరు. జంట నగరాల్లో ప్రజలు సఖ్యతగా ఉన్నారంటే సెక్యులర్ శక్తులన్నింటి పాత్ర ఉందని గమనించాలి. ఇక పంచ భూతాల గురించీ తెలుసుకోవాలి మనం. అంటే ఐదు భూతాలు అని అనుకునేరు. గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని ఇవన్నమాట లెక్క ప్రకారం. ఎవరి లెక్క అంటే దానికి పెద్ద స్టోరీ ఉంది. అందుకే ఆ ఐదు భూతాలు ఏమిటి అనే వరకే మన పని. విషయానికొస్తే ఈ పంచ భూతాలను కొన్ని భూతాలు గణపతి బప్పా పేరు పెట్టుకొని కాలుష్యం చేస్తున్నారు. పేల్చే టపాకాయలు గాలి లోకి కాలుష్యాన్ని వెదజల్లడమే కాదు. గాలి ద్వారా పోయి చెవులను పాడు చేస్తున్నాయి. డిజె శబ్దాల గురించి చెప్పే పనే లేదు. ఈ శబ్ద కాలుష్యం చెవులనే కాదు మెదడును కూడా చెడగొడుతుందని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఎవరు వింటారు వాళ్ళ మాటలు చెప్పండి? నీరు రకరకాల రూపాల్లో దర్శనమిస్తుంది ఈ వినాయక నిమజ్జనాల సందర్భంగా. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయనాలు, రంగులు కలిపి తయారు చేసిన బొమ్మలు నీటిని ప్రమాదంలో పడేస్తున్నాయి. దీనివల్ల నీటిలో కాలుష్యం పెరిగి అది భూమిలోకి ఇంకిపోవడమే కాకుండా గాలిలో కూడా మార్పులు తెస్తుంది. ఎండలో వచ్చిన మినరల్ వాటర్ బాటిళ్ళు, కూల్ డ్రింకు సీసాలు నీటినే కాదు గాలిని, భూమిని, ఆకాశాన్ని చివరికి మనుషుల ఆరోగ్యాల్ని పాడు చేస్తున్నాయి. ఇక యువతకు మందుబాటిళ్ళు ఇస్తున్నారు కదా. వాటిలోనూ నీళ్ళే కదా, ఇంకో రూపంలో. ఇక చెత్తను ఎక్కడికో తీసుకుపోయి పారేసే బదులు, కాల్చేస్తే సులభం కదాని ఆ పని చేస్తున్నారు కొందరు. ఆ విధంగా అగ్నిని వాడి చేస్తున్న కాలుష్యం ఆకాశానికి చేరి అక్కడ ఓజోన్ పొరను దెబ్బ తీస్తుంది. ఊరకే ఎండలు, కుండపోత వర్షాలు, క్లౌడ్ బర్స్టింగులు, వరదలు ఇలాంటి వాటి వెనుక మానవుడు చేస్తున్న కాలుష్యం మనం చూడొచ్చు. సంబురాలు చేసుకునే ప్రతి విషయాన్నీ చేసుకోవాల్సిందే. తప్పు లేదు. ఆ సంబురాల్లో జనం కావాలి, జనం రావాలంటే మొదట వారు ఆరోగ్యంగా ఉండాలి. భక్తి పారవశ్యంలో పంచభూతాల మీద భక్తిని కూడా చాటాలి. పొద్దున లేచినప్పటి నుండీ పంచభూతాలను పూజించేవాళ్ళు ఇంత ముఖ్యమైన విషయాన్ని ఎలా మరచిపోయారో అర్థం కాదు. నిజంగా తమ చుట్టూ ఇంతగా నష్టం జరుగుతున్నట్టు నాయకులందరికీ తెలుసు కాని వినాయకుడికి తెలియదు. తెలిసే అవకాశమూ లేదు. పర్యావరణ ప్రేమికులకు తెలిసినా వాళ్ళ మాట వింటున్నట్టు నటిస్తారే కాని ఎవ్వరూ వినరు. అందుకే గణపతి బప్పా ఇది ఏందయా అని అడగాలనుంది.

# అంతరిక్ష పరిశోధనకు భారీ ప్రోత్సాహం



కేంద్ర కేబినెట్ గగన్‌యాన్, చంద్రయాన్ మిషన్ల విస్తరణకు అత్యధికంగా నిధులు కేటాయిస్తూ ఆమోదించడం భారత అంతరిక్ష పరిశోధనలో ఒక ముందడుగు. రూ. 2,104 కోట్లతో చేపట్టే చంద్రయాన్ 4 ద్వారా 2040 నాటికి చంద్రుని పైకి భారతీయ వ్యోమగాములను పంపించి అక్కడి మట్టిని, శిలలను పరిశోధన కోసం భూమిపైకి తీసుకురావాలన్నదే ఈ మిషన్ లక్ష్యం. భూమి దిగువ కక్షలో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేలా 'తదుపరి తరం లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) 'సూర్య' అభివృద్ధికి రూ. 8,240 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. ఇస్రో లాంచ్ వెహికల్ మార్క్ 3 కంటే మూడు రెట్లు అధికంగా పేలోడ్‌ను ఇది మోసుకెళ్లగలదు. మార్క్3 తో పోలిస్తే ఖర్చు మాత్రం కేవలం 50 శాతమే పెరుగుతుంది. ఇదే విధంగా వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. దీని కోసం రూ. 1,236 కోట్లు కేటాయించారు. చంద్రయాన్4 మిషన్‌కు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీనే ఉపయోగిస్తారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడంతో చంద్రయాన్ 4ను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. అంతరిక్షంలో సొంతంగా 'భారతీయ అంతరిక్ష కేంద్రం' నిర్మించుకోవాలన్న ఆసక్తిని చూపిస్తోంది. గగన్‌యాన్‌లో భాగంగా 2028 డిసెంబర్ నాటికి ఎనిమిది మిషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుంది. గగన్‌యాన్‌కు రూ. 20,193 కోట్లు కేటాయించింది. ఈ కార్యక్రమం విస్తరణ కోసం అదనంగా రూ. 11,170 కోట్లు కేటాయించింది. ఇంత ప్రాధాన్యం ఇవ్వడం భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఇదే మొదటిసారి. అంతరిక్ష పరిశోధనలో మన దేశం అనేక విజయాలు సాధించగలిగింది. ఒకేసారి అనేక ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఘనతను కూడా సాధించింది. మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్ట నిర్మాణం నుంచి ఎన్నో ఉపగ్రహాలను రూపొందించింది. 2014 లో మంగళయాన్ ద్వారా కుజ కక్షలోకి ఉపగ్రహాన్ని పంపించగలిగింది. 2016 లో సెప్టెంబర్‌లో ఒకే రాకెట్ ద్వారా అనేక ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్షల్లో ప్రవేశపెట్టింది. 2017లో ఒకే యాత్రలో 104 ఉపగ్రహాలను భారత్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగింది. ఈ విధంగా చేసిన మొట్టమొదటి ఆసియా దేశంగా ఖ్యాతి సాధించింది. 2008 అక్టోబర్ 22న ప్రయోగించిన చంద్రయాన్ 1 చంద్రుడి ఉపరితలానికి 100 కిలోమీటర్ల దూరంలోని ఆ గ్రహ కక్షలో పరిభ్రమిస్తూ చేపట్టిన పరిశోధనలో చంద్రునిపై నీరు ఉన్నట్టు వెల్లడించింది. అయితే రెండేళ్ల పాటు చంద్రభ్రమణం చేయడానికి ఆ యాత్ర సంకల్పించినప్పటికీ, ఆ వ్యోమనౌకతో భూమికి సంబంధాలు తెగిపోవడంతో ఏడాదికే దాని చరిత్ర ముగిసిపోయింది. 2019 జులై 22 న చంద్రయాన్ 2 చంద్రుని పైకి దూసుకు వెళ్లినా పాక్షికంగా విఫలమైంది. ఆ ఏడాది సెప్టెంబరు 7 న చంద్రుడిపైకి దిగే సమయంలో దాని ల్యాండర్ భూమితో సంబంధాలను కోల్పోయింది. అయితే చంద్రయాన్ 3 మాత్రం విజయవంతమై దీనిని సాధించిన నాల్గవ దేశంగా భారత్ విశేష ఖ్యాతిని సాధించుకుంది. భారత్ కన్నా ముందు అమెరికా, రష్యాలు చంద్రుడి మీదకు విజయవంతంగా వెళ్లగలిగాయి. మొట్టమొదటిసారిగా అమెరికా నుంచి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ 1969లో చంద్రుడిపై కాలు మోపగలిగారు. చంద్రుని ఉపరితలంపై కొన్ని గంటలు ఆయన నడవగలిగారు. ఆయనే కాకుండా మరికొంతమంది అమెరికన్ వ్యోమగాములు చంద్రుడిపై వెళ్లగలిగారు. చైనా, రష్యాలు భారీగా వెచ్చించి చంద్రయాత్రలను చేపట్టగా, భారత్ మాత్రం పరిమిత వ్యయంతోనే చంద్రయాన్ 3 యాత్రను విజయవంతం చేయడం ప్రత్యేకించి చెప్పుకోదగిన విశేషం. ఎంతో పటిష్ఠంగా నిర్మించిన ఎల్‌విఎం 3 ఎం4 రాకెట్ చంద్రయాన్ 3 ని భూకక్షలో విజయవంతంగా చేర్చగలిగింది. చిమ్మచీకటిలో ఉండే చంద్రగ్రహ దక్షిణ ధ్రువంలోని ప్రత్యేక లక్షణాలపై పరిశోధనలు చేపట్టింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్‌కు ఇస్రో సన్నాహాలు చేస్తోంది. చంద్రుడిపై అత్యంత విలువైన ఖనిజ వనరులు ఉన్నాయని అమెరికా, చైనా దేశాలు చెబుతున్నాయి. చంద్రుని అవతలి వైపు పరిశోధనలు సజావుగా చేపట్టిన చైనా 2030 నాటికి మనుషులతో కూడిన అంతరిక్ష నౌకను చంద్రుడిపైకి పంపిస్తానని ప్రకటించింది. భారత్ దేశం కూడా అంతరిక్ష పరిశోధనల్లో తన సామర్థ్యాలు ఏమాత్రం తక్కువ కావని ఇస్రో అనేక సార్లు నిరూపించింది. ఇప్పుడు చంద్రయాన్ 4 విజయవంతమైతే ప్రపంచ అంతరిక్ష పరిశోధనల దేశాల సరసన భారత్ నిలబడగలుగుతుంది. అందుకనే ఈసారి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు భారీగా నిధులు కేటాయించింది. నిధులు కేటాయించడమే కాదు కొన్ని లక్ష్యాలను నిర్దేశించింది. స్వయం సామర్థ్యంతో ఈ మిషన్లు చేపట్టడం మన దేశానికి గర్వకారణం.

# 'వికసిత్' లక్ష్యానికి విద్వేషాల తూట్లు



వికసిత్ భారత్‌ను 2047 నాటికి సాధించగలమని మోదీ ప్రభుత్వం చెబుతోంది.ఈ నేపథ్యంలో అన్ని వర్గాల సామాజిక సంస్కృతులను, వారి జీవన వ్యవహారాలను సమానంగా ఆదరించకపోతే వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడం ఎలా సాధ్యం అన్నదే ప్రశ్న. మాల్స్, మల్టీప్లెక్స్‌లు, ఆకాశహర్మ్యాలు, నేషనల్ హైవేలు, వందే భారత్‌లు ఇవేనా వికసిత్ భారత్ అంటే.. వీటి నుంచి సాధించిన జిడిపియేనా వికసిత్ భారత్ అంటే!.. దేశంలోని అన్ని కులాలను, మతాలను కలుపుకునే సమానత్వ సోదరత్వ భావాలను పాదుకొలిపిననాడే వికసిత్ భారత్ లక్ష్యం వికసిస్తుంది. కానీ దేశంలో వర్గాలవారీగా, కులమతాల వారీగా విద్వేషాలు, హింసాత్మక సంఘటనలు గత కొన్నేళ్లుగా పెచ్చరిల్లుతున్నాయి. వీటిని ప్రభుత్వాలు ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. గోరక్షణ పేరుతో కొంతమంది దుండగులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నా బాధితులకు న్యాయం సరిగ్గా జరగడం లేదు. గత నెల మహారాష్ట్రలో రైలులో వెళ్తున్న అష్రఫ్ అలీ సయ్యద్ హుస్సేన్‌ను బీఫ్ (గొడ్డు మాంసం) తీసుకెళ్తున్నాడని ఒక గుంపు విపరీతంగా దాడిచేసింది. మరో కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన 22 ఏళ్ల సబీర్ మాలిక్ గోమాంసం విక్రయిస్తున్నాడని హర్యానాలోని చరీ?దాద్రి జిల్లాలో గోరక్షకులు దాడిచేశారు. అదే కారణంతో హర్యానాలోని జాతీయ రహదారిపై 19 ఏళ్ల ఆర్యన్ మిశ్రాను ముస్లింగా, పశువుల దొంగ గా అనుమానించి గోరక్షకులు కాల్చిచంపారు. ఈ కేసులో హర్యానా పోలీస్‌లు ఐదుగురిని అరెస్టు చేసినప్పటికీ పొరపాటున తాము అరెస్టు చేశామని చెప్పివారిని విడిచిపెట్టారు. ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో ఒక విద్యార్థి నాన్‌వెజిటేరియన్ బిర్యానీ తెచ్చుకున్నాడని ఆ స్కూలు ప్రిన్సిపాల్ ఆ విద్యార్థికి శిక్ష విధించాడు. బాధితుడైన విద్యార్థి తల్లి తన కుమారుడిని చితకబాది గదిలో మూడు నాలుగు గంటలు బంధించి చివరకు విడిచిపెట్టారని ఆరోపించింది. కానీ దీనికి తగిన సాక్ష్యాధారాలు లేవని పోలీస్‌లు చేతులు దులుపుకున్నారు. 2016లో పశువుల కాపరులైన ఇద్దరు ముస్లింలను మార్కెట్‌కు పశువులను తీసుకెళ్తుండగా హింసించి చంపారు.వీరిలో ఒక కుర్రాడు జార?ండ్‌లోని లతేహార్ జిల్లా మారుమూల గ్రామస్థుడు. హర్యానాలో చార్కిదాద్రి జిల్లాలో వలస కార్మికుడు సబీర్ మాలిక్‌ను చచ్చేంతవరకు హింసించారన్న ఆరోపణపై పోలీస్‌లు ఐదుగురిని అరెస్టుచేశారు. ఒడిశాలోని ఒక కాలేజీ హాస్టల్‌లో బీఫ్ వండారని ఏడుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ హాస్టల్ నుంచి బహిష్కరించారు. ఇలాంటి దారుణాలు వికసిత్ భారత్ లక్ష్యం గల భారత్‌లో కొనసాగుతుండడం శోచనీయం. హిందువులు గోవులను ఆరాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. గోవధను గోమాంస క్రయవిక్రయాలను చాలా రాష్ట్రాలు నిషేధించాయి కూడా. కానీ గోరక్షణ పేరుతో హత్యలకు పాల్పడడమే ఘోరాతిఘోరమైన నేరం. గోవులను రక్షిస్తున్నామని చెప్పి హత్యలను సాధారణం చేసిన దేశం.. ప్రజాస్వామ్యం అన్న నినాదాన్ని ఎలా ఇవ్వగలుగుతుంది? గోరక్షణ పేరుతో సాటి మనిషిని హతమార్చడం హిందుత్వకు వ్యతిరేకమని సాక్షాత్తు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ ఒకసారి ప్రస్తావించడం గమనార్హం. 201017 మధ్యకాలంలో దేశంలో గోరక్షక దళాలు 63 సార్లు హింసాత్మక దాడులకు పాల్పడ్డాయని రాయిటర్స్ సంస్థ నివేదిక వెల్లడించింది. ఈ దాడుల్లో సగం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయి.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ఏడేళ్లలోనే జరిగిన గోదాడుల్లో మృతి చెందిన 28 మందిలో 24 మంది ముస్లింలేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో సగానికి సగం కేవలం వదంతుల పైనే జరిగాయని తేలింది. ఏ సమాజం లేదా ఏ ప్రజల ఆహారంలోనైనా వారి ఎంపికను ఏ విధంగా ద్వేషిస్తాం? ఆహారం అన్నది వ్యక్తిగతమైన అవకాశం. జనాభాలో 90 శాతానికి పైగా ముస్లింలే ఉన్న లక్షద్వీప్‌లో జంతువధను నిషేధించడం ఆ వర్గం ఆహారాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకున్న చర్య కాదా? ఇండోనేషియా, మలేషియాలను ఉదాహరణగా తీసుకుందాం. ఆగ్నేయాసియాలోని ఈ రెండు దేశాల్లో ముస్లింల జనాభాయే మెజారిటీ సంఖ్యలో ఉంటారు. ముస్లింలు సంప్రదాయంగా పోర్క్‌ను తీసుకోరని ప్రతివారికీ తెలుసు. అక్కడ పోర్కును తినవద్దని మైనార్టీలనుగాని, టూరిస్టులనుగాని ఎవరూ అడ్డగించరు. రెస్టారెంట్లలో పోర్క్‌పై ప్రకటనలు ఉన్నా ఎవరూ నిరోధించరు. నేషనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ సర్వే ప్రకారం 2019లో 47% మంది భారతీయులు వారానికి ఒకసారి మాంసాహారం తీసుకుంటారని బయటపడగా, ఇప్పుడు 57% మంది మాంసాహారం తీసుకుంటారని తేలింది. మరి మాంసాహారం తినవద్దని హిందువులమైన మనం శాసించగలమా ?